అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్గిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 19 సంచిక : 192 | 10-10-2026 శనివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల: రూ.1.00

# అన్ని అపాయింట్‌మెంట్లు రద్దు చేసుకున్న అమిత్ షా..



**భద్రతా వలయంలో ఢిల్లీ!**
**సీఈసీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాల భారీ నిరసనలకు పిలుపు**
**ఢిల్లీలో 20 వేల మంది బలగాలతో కఠిన భద్రతా ఏర్పాట్లు**
**57 మెట్రో స్టేషన్ల మూసివేయాలన్న పోలీసులు.. పలు రైళ్ల సర్వీసులు రద్దు**
**జంతర్ మంతర్ వద్ద నిరసనకు పోలీసుల అనుమతి నిరాకరణ**
**పరిస్థితిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఉన్నతస్థాయి సమీక్షలు**

అక్షరకలం ప్రతినిధి

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ, ప్రతిపక్ష ఇండియా కూటమి తలపెట్టిన భారీ నిరసనల నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీ కట్టుదిట్టమైన భద్రతా వలయంలోకి వెళ్లింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. 20,000 మందికి పైగా పోలీసులు, పారామిలిటరీ బలగాలను మోహరించి, దేశ రాజధానిలో భారీ భద్రతా ఏర్పాట్లు చేసింది.పరిస్థితి తీవ్రత దృష్ట్యా కేంద్ర హోంమంత్రి అమిత్ షా తన అధికారిక పర్యటనలు, అపాయింట్‌మెంట్లు రద్దు చేసుకున్నారు. గత రెండు రోజులుగా ఆయన ఉన్నతాధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ, భద్రతా చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు, ఈరోజు జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన నిరసన ప్రదర్శనకు పోలీసులు అనుమతి నిరాకరించారు.భద్రతా చర్యల్లో భాగంగా, ఢిల్లీలోని 57 మెట్రో స్టేషన్లను రెండు రోజుల పాటు మూసివేయాలని పోలీసులు మెట్రో అధికారులను కోరారు. అలాగే, న్యూఢిల్లీ, హజ్రత్ నిజాముద్దీన్ స్టేషన్లకు వచ్చే పలు రైళ్లను ఈరోజు రద్దు చేస్తున్నట్లు రైల్వే శాఖ ప్రకటించింది. జంతర్ మంతర్ పరిసరాల్లో సీసీటీవీలు, ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాలతో నిఘాను కట్టుదిట్టం చేశారు.





ఛత్తీస్‌గఢ్‌లో పేలిన మందుపాతర..

## నలుగురు జవాన్లకు తీవ్ర గాయాలు

ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మందుపాతర పేలుడు కలకలం రేపింది. మందుపాతరను నిర్వీర్యం చేసే క్రమంలో ప్రమాదవశాత్తు పేలుడు సంభవించడంతో బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్ (బీడీఎస్) బృందానికి చెందిన నలుగురు జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. బెజ్జి పోలీస్ స్టేషన్ పరిధిలోని బొడ్రాజదర్ కల్వర్టు వద్ద ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది.



మచ్చార్‌కు శౌర్య పురస్కారం

## అందించనున్న ఇజ్రాయెల్

ఒమనీ కోపైలట్ హమామ్ అల్ హమ్మామీ ఉగ్రదాడి ఘటనలో 174 మంది ప్రయాణికులను కాపాడిన భారతీయ పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చార్‌కు ఇజ్రాయెల్ ప్రభుత్వం ఆ దేశ అత్యున్నత శౌర్య పురస్కారాన్ని ప్రకటించింది. త్వరలో మచ్చార్‌కు తమ దేశ అత్యున్నత అవార్డు అందిస్తామని ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాగ్ హెర్జాగ్ తెలిపారు.



ఢిల్లీలో 10 గంటల పాటు రైళ్ల

## రాకపోకలు రద్దు: భారతీయ రైల్వే

దేశ రాజధాని న్యూఢిల్లీలో అక్టోబర్ 10వ తేదీ జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిరసనల నేపథ్యంలో న్యూఢిల్లీ రైల్వే స్టేషన్, హజ్రత్ నిజాముద్దీన్ స్టేషన్లకు వచ్చి పోయే రైళ్ల సర్వీసులు అన్నింటిని రద్దు చేసింది. ఈ మేరకు భారతీయ రైల్వే శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించింది.

బీఆర్‌ఎస్ మౌనం.. బీజేపీతో

## లోపాయికారి ఒప్పందం



బీఆర్ఎస్ నేతలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ాౢ×= ఆందోళనలో బీఆర్ఎస్ ఎక్కడుందని ప్రశ్నించారు. సీఈసీ తప్పిదం చేస్తుంటే హరీశ్ రావు, కేటీఆర్ ఎందుకు మాట్లాడట్లేదని నిలదీశారు. నిరసన కార్యక్రమం ఎందుకు చేయడం లేదన్నారు. బీజేపీతో బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం కుదుర్చుకుందని ఆరోపించారు.



'ఢిల్లీని స్తంభింపజేయడం సమంజసమేనా?'..

## సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

ఢిల్లీలో రేపు(శనివారం) కాక్రోచ్ జనతా పార్టీ(జజీపా) నిరసన చేపట్టనున్న తరుణంలో అధికారులు ఆంక్షలు విధించడంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. నిరసనకు హాజరయ్యే వారిని నియంత్రించేందుకు నగరాన్నంతా స్తంభింపజేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించింది.

జిల్లా ఏర్పాటు అంటే

## సరిహద్దులు మార్చడం కాదు: హరీశ్ రావు

'సిద్ధిపేట జిల్లా పదేళ్ల ఉత్సవాలు' సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత హరీశ్ రావు, ప్రముఖ రచయిత నందిని సిద్ధారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సిద్ధిపేట చరిత్ర, తెలంగాణ చరిత్రను తెలుసుకోవాల్సిన ఆవశ్యకత గురించి తెలిపారు.'ఎంతో మంది విద్యార్థులు ప్రాణ త్యాగాలకు ఫలితమే మన తెలంగాణ రాష్ట్రం. ప్రొఫెసర్ జయశంకర్ వంటి వారు జీవిత కాలం తెలంగాణ కోసం తపించారు.



తెలంగాణలో 95 లక్షల ఓట్ల

## తొలగింపు వార్త అవాస్తవం: ఎన్నికల ప్రధానాధికారి

తెలంగాణలో 95 లక్షల ఓట్లు తొలగింపు వార్త అవాస్తవమని ఎస్ఈసీ తెలిపారు. 95 లక్షల ఓట్లను తొలగించారంటూ వచ్చిన వార్తపై తెలంగాణ ఎన్నికల ప్రధానాధికారి వివరణ ఇచ్చారు. ఓటర్ల జాబితా సవరణపై తప్పుడు ప్రచారం జరుగుతోందని స్పష్టం చేశారు.



## సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి: కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి



సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి డిమాండ్ చేశారు. ఈరోజు(శుక్రవారం) మీడియాతో మాట్లాడుతూ.. ఈసీకి వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న ఇండియా కూటమి ఎంపీలపై కేంద్రం పోలీసుల ద్వారా రాజ్యం ఏలుతోందని విమర్శించారు.

# తిరుపతికి వెళ్లి మోకాళ్లపై మెట్లు ఎక్కినా.. తీరని మూడో వార్డు కష్టాలు!

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

వెన్నచేడ్ పీఎం శ్రీ పాఠశాలలో ఘనంగా సంబరాలు



గండీడ్. అక్టోబర్ 9 . అక్షర కలం : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని గ్రామ సర్పంచ్ గుర్రాల నవనీత చెన్నయ్య పిలుపునిచ్చారు. వెన్నచేడ్ గ్రామంలోని పీఎం శ్రీ పాఠశాలలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు బతుకమ్మ ఆటపాటలతో సందడి చేయడంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లోనూ రాణించి, ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంత లక్ష్మారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవిబాబు, పీఏసీఎస్ డైరెక్టర్ పుష్పలత గోపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీల్లో భారీ అవినీతి?

- పంచాయతీ కార్యదర్శుల దోపిడీపై పెరుగుతున్న ఆరోపణలు...

కొల్చారం, అక్టోబర్ 09(అక్షర కలం):-

గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు అని మహాత్మా గాంధీ చెప్పిన మాటలు నేటి పరిస్థితుల్లో ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధులు విడుదల చేస్తున్నప్పటికీ, ఆ నిధులు నిజంగా గ్రామాల అభివృద్ధికి చేరుతున్నాయా అనే ప్రశ్న ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇటీవలి కాలంలో గ్రామపంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శుల అవినీతి గురించి అనేక ఆరోపణలు వెలుగులోకి వస్తున్నాయి. తవ్వుతున్న కొద్దీ మరిన్ని అక్రమాలు బయటపడుతున్నాయని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. గ్రామం నుండి మండల స్థాయి వరకు? గ్రామపంచాయతీల్లో జరుగుతున్న ఈ అక్రమాల్లో గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు




పలువురి ప్రమేయం ఉందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఆరోపణలపై స్థానిక నాయకులు మౌనం పాటించడం కూడా ప్రజల్లో అనేక సందేహాలకు దారి తీస్తోంది. నిధులవినియోగంపై అనుమానాలు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాభివృద్ధి కోసం విడుదల చేస్తున్న నిధులు మధ్యలోనే మాయమవుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రోడ్లు, డ్రైనేజీలు, పచ్చదనం, తాగునీరు వంటి అభివృద్ధి పనుల కోసం కేటాయించిన నిధులు పూర్తిగా వినియోగం కాకుండానే ఖర్చు చూపిస్తున్నారా అనే ప్రశ్నలు కూడా లేవనెత్తుతున్నారు. కొన్ని గ్రామాల్లో తీవ్ర విమర్శలు స్థానికంగా కొల్చారం మండలంలోని కొన్ని గ్రామపంచాయతీలో కూడా ఇలాంటి అక్రమాలపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ప్రతి గ్రామాన్ని పరిశీలించినా అభివృద్ధి పనులలో అనేక అనుమానాస్పద అంశాలు బయటపడుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఒంటరిగా పోరాడుతున్న యువకుడు ఈ అక్రమాలపై ప్రశ్నిస్తూ, పారదర్శకత ఒంటరిగా పోరాటం చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. గ్రామాల్లో జరుగుతున్న పనులపై సమాచారం సేకరించి అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారని తెలుస్తోంది. ప్రజల్లో అయోమయం ఈ పరిస్థితుల్లో గ్రామ ప్రజలు తీవ్ర అయోమయంలో ఉన్నారు. నిజంగా అభివృద్ధి జరుగుతుందా? లేక నిధులు మధ్యలోనే మళ్లుతున్నాయా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. విచారణ అవసరమా? గ్రామపంచాయతీల్లో జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న ఈ అక్రమాలపై పూర్తిస్థాయి విచారణ జరిపి నిజానిజాలు బయటపెట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పారదర్శకతను తీసుకురావాలని కోరుతున్నారు.

## సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ ఆస్తులపై ఏసీబీ దాడులు..

అక్షర కలం/ ఖమ్మం: మహబూబాబాద్:

ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే అనుమానంతో సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ వాసంశెట్టి నరసింహారావుకు సంబంధించిన నివాసాలు, బంధువుల ఇళ్లలో అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారులు శుక్రవారం సోదాలు చేపట్టినట్లు సమాచారం.ఆదాయానికి మించిన ఆస్తులుకలిగి ఉన్నారనే అనుమానంతో సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ వాసంశెట్టి నరసింహారావుకు సంబంధించిన నివాసాలు, బంధువుల ఇళ్లలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు శుక్రవారం సోదాలు చేపట్టినట్లు సమాచారం. గతంలో ఖమ్మం జిల్లాలో సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్గా పనిచేసిన నరసింహారావు ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఆయన ఆస్తులు, ఆదాయ వనరులపై ఏసీబీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం.ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు ఆరు నుంచి ఏడు ప్రాంతాల్లోఏకకాలంలో తనిఖీలు చేపట్టినట్లు సమాచారం. ఇందులో భాగంగా ఖమ్మం నగరంలోని కవిరాజు నగర్ ఉన్న మోహన్ అనే బంధువు నివాసంతో పాటు నేలకొండపల్లి మండలంలోని పలు ప్రాంతాల్లో అధికారులు సోదాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా సూర్యాపేట జిల్లా, హైదరాబాదులో ఎల్బీనగర్ ప్రాంతం, ప్రస్తుతం నరసింహారావు విధులు నిర్వహిస్తున్న మహబూబాబాద్ జిల్లాలోనూ ఆయనకు సంబంధించిన ఆస్తులు, నివాసాలపై ఆరా తీస్తున్నట్లు సమాచారం.గతంలో ఖమ్మం జిల్లాలో విధులు నిర్వహించిన సమయంలో నరసింహారావు సస్పెన్షన్కు గురైనట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆయన గత ఉద్యోగ నిర్వహణ, ఆర్థిక లావాదేవీలు, ఆస్తుల వివరాల పై ఏసీబీ అధికారులు దృష్టి సారించినట్లు సమాచారం. సుమారు 15 సంవత్సరాల ఉద్యోగ కాలంలో ఆయన పొందిన జీతభత్యాలతో పోలిస్తే కూడబెట్టిన ఆస్తుల విలువ అధికంగా ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అంశంపై అధికారులు ఆస్తుల పత్రాలు, బ్యాంకు లావాదేవీలు, ఇతర ఆర్థిక రికార్డులను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తున్న సోదాలతోపాటు ఇతర జిల్లాల్లో జరుగుతున్న తనిఖీల్లో ఎలాంటి ఆస్తులు గుర్తించారు, వాటి విలువ ఎంత, ఏవైనా కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారా అనే అంశాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఏసీబీ అధికారుల నుంచి పూర్తి వివరాలతో కూడిన అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. సోదాలఅనంతరం ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణలపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.



### గ్రామసభల్లో ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోని అధికారులు

### బోర్లు లేక తాగునీటికి ఇబ్బందులు.. సమస్యలు పరిష్కరించకపోతే మేమూ మోటార్లు పెట్టుకుంటాం!

గండీడ్. అక్టోబర్ 9 అక్షర కలం :

ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు తమ గోడు పట్టించుకోవడం లేదని కొమ్మిరెడ్డిపల్లి గ్రామంలోని మూడో వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడో వార్డు సభ్యుడు సీనయ్య తిరుపతికి వెళ్లి మోకాళ్లపై మెట్లు ఎక్కి మొక్కులు చెల్లించుకున్నా.. తమ వార్డులోని సమస్యలకు మాత్రం పరిష్కారం లభించడం లేదని వాపోతున్నారు. ముఖ్యంగా తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఎన్నిసార్లు చెప్పినా అధికారులు స్పందించడం లేదని మండిపడుతున్నారు.

గ్రామసభల్లో మొరపెట్టుకున్నా ఫలితం శూన్యం!

ప్రతి గ్రామసభలోనూ తమ వార్డులో తాగునీటికి పడుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నామని స్థానికులు చెబుతున్నారు. తాగునీటి సమస్య పరిష్కారం కోసం తమ వార్డులో బోరు వేయించాలని పలుమార్లు కోరినా ఇప్పటివరకు పట్టించుకున్నవారు లేరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



గ్రామంలోని ఇతర వార్డుల్లో ఏదో ఒక రూపంలో బోర్లు ఉన్నాయని, తమ వార్డులో మాత్రం బోర్లు లేక నీటి కోసం అవస్థలు పడాల్సి వస్తోందని వాపోతున్నారు. గ్రామసభల్లో సమస్యను స్పష్టంగా వివరించినా అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు.

సర్పంచ్, వార్డు సభ్యుడు స్పందించరా?

ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుడు సీనయ్యపై లేదా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. తమ వార్డులో తాగునీటి సమస్య ఎంత తీవ్రంగా ఉందో ఒక్కసారి వచ్చి పరిశీలిస్తే అర్థమవుతుందని అంటున్నారు. గ్రామసభల్లో సమస్యను ప్రస్తావించినా పరిష్కారం చూపకపోవడం ఏమిటని నిలదీస్తున్నారు. ప్రజాప్రతినిధులు తమ ఇళ్ల వద్దకు వచ్చి సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని కోరుతున్నారు.

సమస్యలు తీరకపోతే మేమూ మోటార్లు పెట్టుకుంటాం!

తమ సమస్యలను ఇలాగే నిర్లక్ష్యం చేస్తే ఇక తామే సొంతంగా మోటార్లు ఏర్పాటు చేసుకుంటామని మూడో వార్డు ప్రజలు హెచ్చరిస్తున్నారు. ప్రజల ఇబ్బందులను పట్టించుకోకుండా ఎంతకాలం కాలయాపన చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ వార్డులో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు వెంటనే



చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ఇప్పటికైనా స్పందించేనా?

మూడో వార్డులో బోరు వేయించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని, గ్రామసభల్లో చేసిన విజ్ఞప్తులకు అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుడు సీనయ్య ప్రత్యేక చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. తిరుపతికి వెళ్లి మొక్కులు చెల్లించుకోవడమే కాకుండా.. తమ వార్డులోని ప్రజల కష్టాలను గుర్తించి పరిష్కరించేందుకు కూడా చొరవ చూపాలని కోరుతున్నారు. గ్రామసభల్లో ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకపోతే తమ సమస్యలకు పరిష్కారం ఎప్పుడు లభిస్తుందని మూడో వార్డు ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## వృద్ధుల గౌరవం, ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి....

- వృద్ధుల సంక్షేమానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.....

- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....

మెదక్, అక్టోబర్ 09(అక్షర కలం)

అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా వృద్ధుల సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణ, సామాజిక భద్రత, వారి హక్కుల పరిరక్షణపై కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ వృద్ధుల పట్ల గౌరవభావంతో వ్యవహరించాలని, వారి అనుభవాలను సమాజ అభివృద్ధికి ఉపయోగించుకోవాలని, కుటుంబ సభ్యులు వృద్ధులకు తగిన ఆదరణ, ప్రేమాభిమానాలు అందించాలని సమావేశంలో పేర్కొన్నారు. వృద్ధాప్యంలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు,




ఒంటరితనం, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబపరమైన సమస్యలను గుర్తించి వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. వృద్ధులకు మెరుగైన వైద్య సేవలు, సామాజిక భద్రతా పథకాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లా సీనియర్ సివిల్ జడ్జి డి ఎల్ ఎ సి సెక్రెటరీ శ్రీమతి రుభినా బేగం మాట్లాడుతూ..వృద్ధుల హక్కుల పరిరక్షణకు, వారి గౌరవప్రదమైన జీవనానికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వృద్ధులపై నిర్లక్ష్యం, వివక్ష చూపకుండా వారిని కుటుంబంలో అంతర్భాగంగా గుర్తించి, వారి అవసరాలను గౌరవించాలని సూచించారు. ఈ సందర్భంగా వృద్ధుల ఆరోగ్య పరిరక్షణ, మానసిక ప్రశాంతత, సామాజిక భాగస్వామ్యం, కుటుంబ విలువల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. వృద్ధుల అనుభవం యువతకు మార్గదర్శకమని, వారి సేవలను గుర్తించి గౌరవించడం సమాజ నైతిక బాధ్యత అని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ వృద్ధులకు గౌరవం ఇవ్వడం, వారి హక్కులను కాపాడటం, ఆరోగ్యకరమైన , భద్రతతో కూడిన జీవనాన్ని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు. అనంతరం వృద్ధుల చట్టాల పై పోస్టర్లు ఆవిష్కరించారు. తమ జీవిత కాలంలో వివిధ సేవలు అందించిన వృద్ధులను ప్రశంసించి శాలువా, మెమొంటోతో సత్కరించారు. వృద్ధులకు పెట్టిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఎల్లయ్య,జిల్లా వైద్యాధికారి గనేశ్వర్,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, మెదక్ ఆర్డీవో రమాదేవి,జిల్లా సంక్షేమ శాఖ అధికారి హేమ భార్గవి, జిల్లా అధికారులు ,వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రబోడు ప్రాథమిక పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు..

అక్షర కలం/ సింగరేణి :

సింగరేణి మండలం ఎర్రబోడు ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ



ఉపసర్పంచ్ రమాదేవి మాట్లాడుతూ బతుకమ్మ అంటే పూల జాతర అని అన్నారు. ప్రపంచంలోనే పువ్వులను దేవతగా కొలిచే సంప్రదాయం తెలంగాణకి పరిమితం అన్నారు. ఆడపడుచులు తమ కష్టసుఖాలను పాటల రూపంలో తెలియజేస్తూ ఆటపాటలతో జరుపుకునే అతి పెద్ద పండుగ బతుకమ్మ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎర్రబోడు సీనియర్ నాయకులు కడియాల సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు సంస్కృతి సాంప్రదాయాలు తెలియజేయడం ఎంతో అవసరం అన్నారు. ప్రతి పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయడం ఎంతో అవసరం అన్నారు. పండగ అంటే అందరూ కలిసిమెలిసి సంతోషంగా జరుపుకోవడమే అన్నారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడి టీచర్లు కురసం కృష్ణవేణి, భూక్య ఉమాదేవి ఆయా కుంజ సుగుణ , రాధ, విద్యార్థిని, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యాసంస్థల్లో ఉచిత కంటి పరీక్షలు, ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ.

95 విద్యాసంస్థలు, 25వేల మంది విద్యార్థులకు సేవలందిస్తాం.

అక్షర కలం / భద్రాచలం

గిరిజన విద్యార్థుల సంక్షేమం కొరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్ గారు మరియు ఐటిడిఏ పీవో బి.రాహుల్ సూచనలు, సహకారంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో శుక్రవారం ఉచిత



కంటి పరీక్షలు మరియు ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ మొదటి ఫేజ్ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈసందర్భంగాడా,,ఎస్.ఎల్.కాంతారావు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి చైర్మన్ మరియు వైస్ చైర్మన్ చల్లగుళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ.మొదటి దఫాలో ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ స్కూల్స్ మరియు గిరిజన పాఠశాలలు 95 విద్యాసంస్థల్లో 25 వేల మందికి ఉచిత కంటి పరీక్షలు మరియు అవసరమైన వారికి ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రెండవ ఫేజ్లో సోషల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్ కళాశాలల్లో ఈ కార్యక్రమం చేపడతామని తెలిపినారు. ఈ కార్యక్రమానికి మ్యాక్సివిజన్ శరత్ ఖమ్మం వారి టెక్నికల్ టీమ్ సహకారం అందజేస్తున్నారని, ఈ ఉచిత శిబిరంలో 300 మందికి కంటి పరీక్షలు నిర్వహించామని తెలిపినారు. కేన్సర్ వ్యాధి పెరుగుతుందని, చికిత్స కొరకు కొత్త పథకాలు ప్రవేశ పెడుతున్నారని, కేన్సర్ నిర్ధారణ ఆవశ్యకతను గుర్తించి పాల్వంచలో 25 సెంట్లు ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ స్థాపనకు చర్యలు చేపట్టాలని, విధులు సమకూర్చాలని కోరుతూ. ఈ కార్యక్రమానికి సహకారం అందిస్తున్న జిల్లా కలెక్టర్ అంకిత్, పీవో బి.రాహుల్, కు ధన్యవాదాలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి. సుమలత, వైస్ ప్రిన్సిపాల్ పుణ్యవతి, డా,,ఎస్ఎల్ కాంతారావు చైర్మన్, చల్లగుళ్ల నాగేశ్వరరావు వైస్ చైర్మన్, టి.వి. బాలయోగి ట్రెజరర్, స్టేట్ కమిటి మెంబర్ వై.సూర్యనారాయణ, జిల్లా కమిటి మెంబర్స్ యడవెల్లి కృష్ణ, అవులూరి సత్యనారాయణ, బిబిజి తిలక్, పల్లంటి దేశప్ప, కంభంపాటి రవి, కండెలవాల సతీష్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి బోరు ను రిపేరు చేయించి పరిసరాలను శుభ్రం చేయించిన ఇందిరానగర్ సర్పంచ్ పాయం లలిత.

అక్షర కలం ఇల్లెందు ప్రతినిధి:-



ఇల్లందు పట్టణ శివారు ప్రాంతమైన ఇందిరానగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పాయం లలిత అధ్యక్షతన హ్యాండ్ బోర్లు రిపేరు చేయించారు. సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా పచ్చల కృష్ణమూర్తి ఇంటిదగ్గర కుమ్మరి పుల్లయ్య ఇంటిదగ్గర పిచ్చి చెట్లను కొట్టించి పరిసరాల ప్రాంతాన్ని శుభ్రం చేయించారు. వీధిలైట్లను లేని చోట్ల వీధిలైట్లు అమర్చాలని, కాల్వలోని శిల్టును తొలగించాలని సర్పంచ్ పాయం లలిత జిపి లైన్ మెన్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ నాగమణి,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
సంపాదకీయం...

# నోబెల్ పై ట్రంప్ ఆశలు

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నోబెల్ బహుమతి ఈ సారి ఎవరిని వరించనుంది? ఈ శాంతి బహుమతి కోసం పలువురి మధ్య కీలక పోటీ నెలకొంది. ముఖ్యంగా ప్రపంచ శాంతి, మానవతా సంక్షోభాలపై నిరంతరం దౌత్యపరమైన పిలుపునిస్తున్న పోప్ లియోతో పాటు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొడిమిర్ జెలెన్స్కీ, కెనడా ప్రధాని మార్క్ కార్నే, నార్డిక్ ప్రజాప్రతినిధులు లీసా మౌర్యోస్కీ, అజా చెమినిట్జ్‌లు నామినేట్ అయినవారిలో ఉన్నారు. రష్యా దండయాత్రకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్ని, శాంతిని కాపాడేందుకు చేస్తున్న ప్రయత్నాలకు గానూ ఉక్రెయిన్ అధ్యక్షుడు పేరు గత కొన్నాళ్లుగా నామినేట్ అవుతోంది. అయితే ఈ ఏడాది నోబెల్ బహుమతుల ప్రకటన కొనసాగుతోంది. ఇప్పటికే మెడిసిన్, ఫిజిక్స్, కెమిస్ట్రీలతో పాటు సాహిత్యంలో విజేతలను ప్రకటించారు. అయితే, శాంతి బహుమతిపై యావత్తు ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోంది. శుక్రవారం (అక్టోబరు 8న) విజేతను ప్రకటించనున్నారు. ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి కోసం 208 మంది, 79 సంస్థలు సహా 287 నామినేషన్లు నమోదయ్యాయి. నోబెల్ కమిటీ నియమాల ప్రకారం అధికారిక నామినేషన్ల జాబితా 50 ఏళ్ల వరకు అత్యంత గోప్యంగా ఉంచుతారు. అయితే, నామినేట్ చేసిన వ్యక్తులు లేదా సంస్థల బహిరంగ ప్రకటనలు, అంతర్జాతీయ మీడియా కథనాలు, నిపుణుల విశ్లేషణల ఆధారంగా ఈ రేసులో ప్రముఖంగా పలు పేర్లు వినిపిస్తున్నాయి. వీటిలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరు కూడా ఉన్నట్టు వెల్లడయ్యింది. నోబెల్ బహుమతి కోసం కొన్నేళ్లుగా విశ్వప్రయత్నాలు చేస్తున్న ట్రంప్.. బహిరంగంగా వ్యాఖ్యలు చేస్తున్న విషయం తెలిసిందే. ట్రంప్ తన మొదటి పదవీకాలం నుంచే నోబెల్ కల కంటున్నారు. అనేక యుద్ధాలను ఆపిన తానే అసలైన శాంతిదూతను అంటూ గొప్పలు చెప్పుకుంటున్నారు. ఇజ్రాయెల్, అరబ్ దేశాల మధ్య అబ్రహమ్ అకార్డ్‌తో చారిత్రక దౌత్య సంబంధాలు కుదిర్చినందుకు శాంతి బహుమతి పలుమార్లు నామినేట్ చేశారు. నార్వే పార్లమెంట్ సభ్యులు, అమెరికా కాంగ్రెస్‌లోని రిపబ్లికన్ ప్రతినిధులు, పాకిస్థాన్ వంటి దేశాలకు చెందిన నాయకులు అనేక సందర్భాల్లో ట్రంప్ పేరును అధికారికంగా ప్రతిపాదించారు. ఈ ఏడాది కూడా శాంతి బహుమతిపై అమెరికా అధ్యక్షుడు గంపెడాశలు పెట్టుకున్నారు. ఇదే సమయంలో 'అయినా నాకు ఇవ్వరు లే' అంటూ నోబెల్ కమిటీపై బాహటంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 'ఎన్నో యుద్ధాలను ఆపానని, ఈ పురస్కారం నాకే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న ట్రంప్.. నా కృషికి తగిన గుర్తింపు ఇవ్వడం లేదు' అంటూ రుసరుసలాడుతున్నారు. ఇటీవల నోబెల్ బహుమతుల ప్రకటనకు ముందు కూడా " నేను ఎనిమిది యుద్ధాలను ఆపాను.. నోబెల్ కమిటీ నాకు ఇవ్వకపోతే వారికే అవమానం" అని వ్యాఖ్యానించారు. అమెరికా అధ్యక్షుడైన కొద్ది నెలలకే బరాక్ ఒబామాకు నోబెల్ రావడంపై కూడా పలుసార్లు తన అక్కసు వెళ్లగక్కారు. భారత్‌కు చెందిన ప్యాడ్‌మాన్‌గా గుర్తింపు పొందిన అరుణాచలం మురుగనాథన్ కూడా నామినేట్ అయ్యారు. మహిళల రుతుక్రమ పరిశుభ్రతపై అద్భుతమైన సామాజిక విప్లవాన్ని తెచ్చినందుకు, ఆయన చేసిన కృషికి గానూ బహిరంగంగా నామినేట్ అయినట్టు నివేదికలు పేర్కొన్నాయి. ప్రపంచ వివాదాలు, మానవ హక్కుల ఉల్లంఘనలు, యుద్ధ నేరాలపై చట్టపరమైన జవాబుదారీతనాన్ని పెంపొందించడానికి కృషిచేసిన అంతర్జాతీయ న్యాయస్థానం, అంతర్జాతీయ నేరాల కోర్టు , భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ, అనేక దేశాలు శాంతియుతంగా అంతరిక్ష సహకారాన్ని కొనసాగిస్తున్నందుకు ప్రతీకగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం పేరు కూడా నామినేట్ అయ్యింది. మరోవైపు నోబెల్ శాంతి బహుమతికి తానే పూర్తిగా అర్హుడినని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రకటించుకున్నారు. ఇప్పటివరకు ఏ అమెరికా అధ్యక్షుడూ చేయని విధంగా ప్రపంచ శాంతి కోసం తాను విశేష కృషి చేశానని, ఏకంగా ఎనిమిది యుద్ధాలను ఆపానని ఆయన పాతపాటే పాడారు. నార్వేజియన్ పీస్ కమిటీ శుక్రవారం ఈ అవార్డులను ప్రకటించనున్న నేపథ్యంలో శ్వేతసౌధంలో మీడియాతో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. తనకు నోబెల్ పురస్కారం ఇవ్వకపోతే, అది ఆ కమిటీకే పెద్ద అవమానమని ఆయన అన్నారు. 2009లో మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామాకు నోబెల్ బహుమతి ఎందుకు ఇచ్చారో ఇప్పటికీ ఆయనకే తెలియదంటూ ట్రంప్ ఎద్దేవా చేశారు. గత ఏడాది నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, మారియా కొరినా మచాడో ఆ అవార్డుకు తనకంటే ట్రంపే ఎక్కువ అర్హుడని చెబుతూ ఆమె బహుమతిని తనకు అందించారని గుర్తుచేశారు. వివిధ దేశాలపై వాణిజ్య సుంకాలను అస్త్రంగా ఉపయోగించి, అనేక యుద్ధాలు జరగకుండా అడ్డుకోగలిగానని ట్రంప్ చెప్పుకొచ్చారు. అమెరికా- ఇరాన్ ఉద్రిక్తతలను కూడా త్వరలోనే పరిష్కరిస్తానని ధీమా వ్యక్తం చేశారు. తానెన్నో యుద్ధాలను ఆపానని, నోబెల్ శాంతి బహుమతికి తన కంటే అర్హులెవరూ లేరంటూ గతంలో కూడా చాలాసార్లు ట్రంప్? పేర్కొన్నారు. నోబెల్ కమిటీని ఉద్దేశిస్తూ, వారి నిర్ణయం ఏంటో తమకు తెలియదని, తనలాంటి వారికి ఈ పురస్కారం ఇవ్వకపోవడమే వారికి అలవాటుగా కనిపిస్తోందని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇంతకుముందు ఎవరూ చేయలేని పనులు నేను చేశా. నేను గొప్పలు చెప్పుకోవడం లేదు. కేవలం వాస్తవాలు మాత్రమే చెబుతున్నా. బహుశా ఏ అధ్యక్షుడు కూడా ఇన్ని యుద్ధాలను పరిష్కరించి ఉండకపోవచ్చు. కానీ నేను మాత్రం ఒకటి రెండు కాదు, ఏకంగా 8 యుద్ధాలు ఆపాను. కాబట్టి నోబెల్ శాంతి బహుమతి పొందేందుకు నేను అర్హుడిని. కానీ అది నాకు వస్తుందనే నమ్మకం మాత్రం తక్కువే. ఒకవేళ నాకు నోబెల్? ఇవ్వకపోతే అది కమిటీకి పెద్ద అవమానం అవుతుందని అన్నారు. ఇదిలా ఉండగా, ఈ ఏడాది



నామినేషన్లలో ట్రంప్ పేరు ఉండొచ్చని గతంలోనే ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం ఎవరిని వరిస్తుందన్న విషయంపై ఉత్కంఠ నెలకొంది. ఏది ఏమైనా అన్నివిధాల అర్హుడికే ఈ నోబెల్ శాంతి బహుమతి దక్కాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో అధికార దుర్వినియోగం

?అర్హులకు అన్యాయం -- కాంగ్రెస్ కార్యకర్తలకే ప్రాధాన్యం

?కాగితాలకే పరిమితమైన నిబంధనలు

కాంగ్రెసేతర ?సర్పంచులు, ఇందిరమ్మ కమిటీల జాబితాల బుట్టదాఖలు

?ప్రజల డబ్బుతో రాజకీయాలా?

కాంగ్రెస్ కండువా కప్పితేనే ఇళ్లా?

?పారదర్శకత లోపించిన ఎంపిక విధానం

?పేదలకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోం

అధికార దుర్వినియోగం పై న్యాయపోరాటం

విలేకరుల సమావేశంలో సిపిఐ ( ఎం ) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

?తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కేటాయింపుల్లో జిల్లా వ్యాప్తంగా తీవ్ర స్థాయిలో అధికార దుర్వినియోగం, రాజకీయ వివక్ష జరుగుతున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఖమ్మంలోని సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన పేదలకు ఇళ్లు కేటాయించకుండా, కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కాంగ్రెస్ జెండా కప్పుకున్న వారికే ప్రాధాన్యమిస్తూ ఇళ్లను మంజూరు చేస్తున్నారని, ఇది పూర్తిగా ప్రజాస్వామ్య విరుద్ధమని మండిపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన కాంగ్రెసేతర పార్టీల సర్పంచులు, ఇందిరమ్మ కమిటీలు నిబంధనల ప్రకారం సిద్ధం చేసి ఇచ్చిన అర్హులైన నిరుపేదల జాబితాలను అధికారులు, మంత్రులు పూర్తిగా బుట్టదాఖలు చేస్తున్నారని ఆధారాలతో సహా వెల్లడించారు. ఈ అన్యాయంపై అధికారులు, ప్రభుత్వం వెంటనే తమ తీరు మార్చుకోకపోతే జిల్లా వ్యాప్తంగా బాధితులైన పేదలతో కలిసి పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని, అవసరమైతే కోర్టులను ఆశ్రయించి న్యాయ పోరాటం చేసి పేదలకు ఇళ్లు దక్కేలా చూస్తామని ఆయన హెచ్చరించారు.

?కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఐదేళ్ల కాలంలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ప్రతీ నిరుపేద కుటుంబానికి నీడ కల్పిస్తామని హామీ ఇచ్చిందని నున్నా నాగేశ్వరరావు గుర్తుచేశారు. మొదటి విడతలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల ఇళ్లు ప్రకటిస్తూ, అర్హుల ఎంపిక కోసం ఎల్-1, ఎల్-2, ఎల్-3 వర్గీకరణను రూపొందించారని తెలిపారు. సొంత స్థలం ఉండి ఇల్లు లేని వారిని, రేకుల ఇళ్లు లేదా చిన్న గుడిసెలలో నివాసముంటున్న అత్యంత నిరుపేదలను మొదటగా ఆదుకుంటామని ప్రకటించారన్నారు. దీని ప్రకారం ఖమ్మం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు గాను




మొదటి పేజ్‌లో 16,872 ఇళ్లు, రెండో పేజ్‌లో 10,400 ఇళు మంజూరయ్యాయని వివరించారు. అయితే ఆచరణలోకి వచ్చేసరికి ప్రభుత్వం చెప్పిన నిబంధనలన్నీ కాగితాలకే పరిమితమయ్యాయని, క్షేత్రస్థాయిలో అధికార పార్టీ నాయకుల ఇష్టారాజ్యమే నడుస్తోందని విమర్శించారు.

?గ్రామాల్లో ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా, గ్రామాభివృద్ధిని కాంక్షించే గ్రామ సర్పంచ్ చైర్మన్‌గా ఉండే ఇందిరమ్మ కమిటీలు ఇచ్చిన ఆమోదిత జాబితాల ప్రకారమే ఇళ్లు కేటాయించాలని నిబంధనలు చెప్తున్నాయని నాగేశ్వరరావు పేర్కొన్నారు. కానీ జిల్లాలో కాంగ్రెసేతర సర్పంచులు ఉన్న గ్రామాల్లో వారిని పూర్తిగా పక్కనబెట్టి, వారి ఇచ్చిన లిస్టులను కనీసం పరిగణనలోకి కూడా తీసుకోవడం లేదని ఆరోపించారు. మంత్రులు కూడా ఇతర పార్టీల సర్పంచులు ఇచ్చిన అర్హుల జాబితాలను పట్టించుకోకుండా, కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇచ్చిన జాబితాలకే ఇళ్లను మంజూరు చేస్తూ తీవ్ర వివక్ష చూపిస్తున్నారని మండిపడ్డారు. ఉదాహరణకు తిరుమలాయపాలెం మండలంలోని ఎదుళ్ల చెర్వు, ఎం.వెంకటాయపాలెం, కొదుమూరు, నేలకొండపల్లి, పాలేరు, నాయకన్ గూడెం, మల్లేపల్లి, గట్టు సింగారం, నేలపట్ల, మధిర తదితర ప్రాంతాల్లో సర్పంచులు నిబంధనల ప్రకారం అత్యంత అర్హులైన పేదల పేర్లతో జాబితా ఇస్తే, అందులో ఒక్కరికి కూడా ఇల్లు మంజూరు చేయకపోవడం దారుణమన్నారు.

?కొన్ని గ్రామాల్లో ఎల్-1 కేటగిరీలో అర్హులైన నిరుపేదలు ఉన్నప్పటికీ, వారికి ఇవ్వకుండా రాజకీయ ఒత్తిళ్లతో ఎల్-2, ఎల్-3 లో ఉన్న కాంగ్రెస్ నాయకుల అనుచరులకే కట్టబెడుతున్నారని పేర్కొన్నారు. మరికొన్ని చోట్ల మంజూరైన ఇళ్లకు అర్హులు లేరనే నెపంతో వెనక్కి పంపడం లేదా ఇతర పార్టీలకు చెందిన పేదలను కాంగ్రెస్ కండువా కప్పుకుంటేనే ఇళ్లు ఇస్తామని బెదిరింపులకు గురిచేయడం తుగ్లక్ పాలనను తలపిస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అనేది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిధులతో, ప్రజలు కట్టిన పన్నుల డబ్బుతో అమలు చేస్తున్న సంక్షేమ పథకమని, ఇది కాంగ్రెస్ పార్టీ సొంత నిధుల నుంచి ఇస్తున్నది కాదని నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ ఫలాలను ఒక పార్టీకే పరిమితం చేయడం చట్టవిరుద్ధమని హితవు పలికారు.

?గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు సమయంలో గ్రామసభలు నిర్వహించి, అర్హులైన పేదలందరినీ గుర్తించి, పారదర్శకంగా లాటరీ పద్ధతి ద్వారా ఇళ్లను ఎంపిక చేశారని ఆయన గుర్తుచేశారు. దానివల్ల ఎలాంటి వివాదాలు లేకుండా అర్హులకు ఇళ్లు దక్కాయని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అటువంటి పారదర్శక విధానాన్ని అమలు చేయాలని లేదా గ్రామసభలు, సర్పంచుల కమిటీ నిర్ణయించిన జాబితాల ప్రకారం ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రూపొందించిన నిబంధనలను కాపాడాల్సిన అధికారులే అధికార పార్టీ ఒత్తిళ్లకు తలొగ్గి చట్టాన్ని ఉల్లంఘిస్తే, వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకునేలా న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని హెచ్చరించారు.

?ఈ అధికార దుర్వినియోగం, అక్రమాలపై త్వరలోనే సీపీఎం ప్రతినిధి బృందం, బాధితులైన ప్రజాప్రతినిధులతో కలిసి ఖమ్మం జిల్లా కలెక్టర్‌ను కలవనున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న వివక్షను ఆధారాలతో సహా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, తక్షణమే విచారణ జరిపించి అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరతామన్నారు. ఒకవేళ జిల్లా యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుండా ఇదే రకమైన వైఖరిని కొనసాగిస్తే, బాధితులైన నిరుపేదలందరినీ ఏకం చేసి కలెక్టరేట్ ముట్టడితో పాటు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని, అలాగే కోర్టు ద్వారా న్యాయ పోరాటం చేసి పేదల హక్కులను కాపాడతామని నున్నా నాగేశ్వరరావు స్పష్టం చేశారు. విలేకరుల సమావేశంలో సిపిఐ ( ఎం ) పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, యర్రా శ్రీనివాసరావు, భూక్యా వీరభద్రం, మాదినేని రమేష్, వై. విక్రమ్ పాల్గొన్నారు.

## మొండితోగు జి పి వెంచర్ భూములను కొంటే గోడకేసిన సున్నమే తిరిగి రాదు. ---- ఇల్లందు ఎమ్మార్వో ఖాసీం.

అక్షర కలం ఇల్లందు ప్రతినిధి:-

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలంలోని మొండితోగు గ్రామపంచాయతీ లోని సర్వేనెంబర్ 588/12/1/2, 588/12/1/3 భూములు కొంటే తిరుపతి హుండీలో వేసినట్లేనని, గోడకేసిన సున్నమేనని తిరిగి రావని ఇల్లెందు ఎమ్మార్వో ఖాసీం అన్నారు. ఇటీవల మొండితోగు గ్రామపంచాయతీ లోని 1/70 పరిధిలోని 9 ఎకరాల లో ఎలాంటి లేఅవుట్, అనుమతులు లేకుండా కొందరు వెంచర్ వేసి ప్లాట్లు చేసి అమ్మ కానికి పెడుతున్నట్టు వస్తున్న వార్తల విషయమై ఇల్లందు ఎమ్మార్వో



కాసిం ను" అక్షర కలం" తెలుగు దినపత్రిక ప్రతినిధి ఈ విషయమై వివరణ కోరగా మండలంలోని మొండితోగు గ్రామపంచాయతీ లోని తొమ్మిది ఎకరాల భూములు వెంచర్ చేసి అమ్మకాలు పెట్టిన విషయాన్ని ఆ గ్రామ పంచాయతీ సెక్రెటరీని ఇల్లందు ఎంపీడీవోను కలిసి విషయం తెలుసుకోవాలన్నారు. మొండితోగులోని సర్వే నెంబర్ 588/12/1/2, 588/12/1/3 లోని 9 ఎకరాలు 1942 లోనే కాస్తు లో ఉన్నాయని, పట్టాలు ఉన్నాయని పట్టాలు కలిగిన వారు తమ తొమ్మిది ఎకరాలను ప్లాట్లు చేసి అమ్మాలనుకుంటే ముందుగా ఎమ్మార్వో కార్యాలయంలోనూ సంప్రదించి నాలా పన్ను కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని, ఆ క్రమంలో ఆ భూములు ప్రభుత్వ భూములా లేక సింగరేణి భూములా, అసైన్డ్ భూములా అని విచారణ చేస్తామని, ప్లాటు చేసి అమ్మకాలు చేసుకునేందుకు 30 పేజీల నిబంధనలు ఉంటాయని ఇవన్నీ పూర్తి చేయకుండా వ్యవసాయ భూములను ప్లాట్లు చేసి అమ్మకానికి పెడితే కొనుగోలుదారుల సొమ్ము బూడిదలో పోసిన పన్నీరేనని ఎమ్మార్వో అన్నారు. అనుమతులు లేని భూములను, స్థలాలను కొంటే స్థలాలకు రిజిస్ట్రేషన్ ఉండదని ఇంటి నెంబర్లు, నీరు, విద్యుత్, రహదారులు మంజూరు కావని ఆయన తెలిపారు. వెంచర్ దారుల ఆకర్షణీయమైన ప్రకటనలకు స్థలాలు కొని మోసపోవద్దని ఇల్లందు ఎమ్మార్వో కొనుగోను దారులకు విజ్ఞప్తి చేశారు. మొండితోగు గ్రామపంచాయతీ స్థలాలను కొనుగోలు చేయాలని ఎవరైనా కోరుకుంటే సంబంధిత అధికారులను భూముల స్థలాల విషయమై సంప్రదించి విషయాలు తెలుసుకోవాలని, ప్లాట్లను కొంటే అన్ని వసతులు లభిస్తాయా లేదా అనే విషయాలు, స్థలానికి హక్కుదారులు అవుతామా లేదా అనే విషయం తెలుసుకోవాలని ఏ విషయం తెలుసుకోకుండా కొని మోసపోవద్దని ఆయన తెలిపారు.

# పదవులకోసం కాదు పనిచేసే వారికే ఓటు వేయండి

మరోసారి ఎమ్మెల్సీ బరిలో అశోక్ సార్

గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఫలితాలు తారుమారు చేసిన పాలకూరి అశోక్

ఈసారి ఎన్నికల్లో విజయం నాదేనని ధీమా

విలేకరుల సమావేశంలో వరంగల్-ఖమ్మం-నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్ సార్

అక్షర కలం/ ఖమ్మం నగరం:

పదవులకోసం కాదు పనిచేసే వారికే ఓటు వేయాలని, ఈసారి ఎన్నికల్లో విజయం నాదేనని వరంగల్-ఖమ్మం-నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్ సార్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కొంతమంది రాత్రికి రాత్రే ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పుట్టుక వస్తున్నారని, అటువంటి తగిన గుణపాఠం చెప్పాలని, నిత్యం జనం కోసం పనిచేసే వారికే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని కోరారు.

గత 12 సంవత్సరాలుగా నిరుద్యోగులకు నిధులు లేవు, నియామకాలు లేవు. ఇంటికో ఉద్యోగం లేదు, ఏడాదిలోగా రెండు లక్షల ఉద్యోగాలు లేవు. ఊకదంపుడు ఉపన్యాసాలు, 420 హామీలు తప్ప నిరుద్యోగులకు మిగిలింది శూన్యం అని అన్నారు. ప్రైవేటు ఉద్యోగాల్లో నాన్ లోకల్ కబ్జా అత్తెసరు




ప్రభుత్వ ఉద్యోగాలు తెలంగాణలో నిరుద్యోగ భారతం. ప్రమాదపుటంచున ప్రభుత్వ విద్య నెలకొని ఉందని అన్నారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో 30 వేల మొదటి ప్రాధాన్యత ఓటు 90 వేల రెండో ప్రాధాన్యత ఓటు సాధించి బిఆర్ఎస్ ఓడిపోవడానికి తానే కారణమయ్యానని, ప్రధాన పార్టీలకు ముచ్చెమటలు పట్టించానని అన్నారు. 90శాతం పైగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలను కాదని కాంగ్రెస్ పార్టీ రెండు ఎమ్మెల్సీ స్థానాలను రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించి తెలంగాణ పిసిసి రెడ్డి కాంగ్రెస్ గా మారిందని అన్నారు. బిఆర్ఎస్ సైతం ఓసీలకే టికెట్లు కేటాయించడానికి ప్రయత్నం చేస్తుందని అదే జరిగితే ఆ రెండు పార్టీలను, బీసీలు 100 శాతం బొంద పెట్టడం ఖాయమని అన్నారు. ఓట్లు మావి సీట్లు మీవా అని ప్రశ్నించారు. రెండు పార్టీలు హైబ్రిడ్ మొక్కలను తెర మీదకి తెస్తున్నాయని, జన సంబంధం లేని వారు, తెలంగాణ అస్తిత్వం తెలియని వారు, డబ్బుల సంచులతో పోటీ చేయాలని చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో 42 శాతం స్థానాలు బీసీలకు కేటాయిస్తామని హామీ ఇచ్చి అసెంబ్లీలో కోర్టుల్లో నాటకలాడి బీసీలను నిండా ముంచిందని, ఇప్పుడు బీసీలకు సీట్లు కేటాయించడానికి అవకాశం ఉన్న ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. 10 శాతం కూడా లేని ఓసీలు 70 శాతం అసెంబ్లీని కబ్జా పెట్టారని అన్నారు. గత 15 ఏండ్లుగా నిరుద్యోగుల కోసం, తెలంగాణ సమాజం కోసం పనిచేసానని అటు బిఆర్ ఎస్ ఇటు కాంగ్రెస్ రెండు పార్టీలు 18 కేసులు పెట్టి ఎన్ని ఇబ్బందులకు గురి చేసిన నిరుద్యోగుల పక్షమే తప్ప ఏ ప్రభుత్వానికి అంట కాగలేదని, ప్రాణాలు ఫణంగా పెట్టి మూడు సార్లు ఆమరణ నిరాహార దీక్షలు చేసానని, లక్షల మందికి తన ఆన్‌లైన్ పాఠాల ద్వారా తక్కువ ఫీజుతో, ఉచితంగా పాఠాలు భోదించానని అన్నారు. నిరుద్యోగుల పక్షాన నడి రోడ్డుపై నిలబడి పోలీసుల దిగ్బంధాలు ఛేధించుకుంటూ, నిత్యం కోర్టు మెట్లు ఎక్కుతు నిలబడి గొంతు ఎత్తానని నిరుద్యోగులు, బిసిలు, ఎస్సి, ఎస్టీ, మైనార్టీలు అండగా నిలబడతారని అన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట





# ఏడేళ్ల తర్వాత విరాట్ కోహ్లీ గోల్డెన్ డక్!

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తీవ్రంగా నిరాశపర్చాడు. ఏడేళ్ల తర్వాత వన్డేల్లో గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా వెస్టిండీస్‌తో న్యూ చండీఘడ్ వేదికగా జరుగుతున్న ఆఖరి మ్యాచ్‌లో టీమిండియా టాస్ గెలిచి బ్యాటింగ్ దిగగా.. శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ 3 బంతుల వ్యవధిలోనే వెనుదిరిగారు.జైడెన్ సీల్స్ వేసిన మూడో ఓవర్ మూడో బంతికి శుభ్‌మన్ గిల్(1) క్యాచ్ ఔటవ్వగా.. క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ(0) క్లీన్ బౌల్డ్ అయ్యాడు. మిడిల్ స్టంప్‌లైన్‌లో వేసిన ఫుల్ లెంగ్త్ డెలివరీని కోహ్లీ ఫ్లిక్ చేయబోయాడు. కానీ బంతిని అంచనా వేయడంలో విఫలమై మిస్ అయ్యాడు. దాంతో బంతి నేరుగా మిడిల్ స్టంప్‌ను లేపేసింది.స్టేడియం మొత్తం ఒక్కసారిగా పిన్-డ్రాప్ సైలెన్స్ అయిపోయింది. ఫామ్‌లో ఉన్న ఆటగాళ్లు వరుసగా 2 బంతుల్లో ఔటవ్వడంతో అంతా నిర్ఘాంత పోయారు. క్రీజులోకి వచ్చిన రుతురాజ్ గైక్వాడ్‌తో కలిసి రోహిత్ శర్మ జట్టును ముందుకు నడిపిస్తున్నాడు.వన్డే క్రికెట్‌లో విరాట్ కోహ్లీ డకౌటవ్వడం ఇది నాలుగోసారి మాత్రమే. చివరిసారిగా ఏడేళ్ల క్రితం 2019, డిసెంబర్ 18న వైజాగ్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లోనే కీరన్ పోలార్డ్ బౌలింగ్‌లో విరాట్ కోహ్లీ గోల్డెన్ డకౌటయ్యాడు. వన్డేల్లో కోహ్లీని తొలిసారి గోల్డెన్ డక్ చేసిన బౌలర్ వెస్టిండీస్ మాజీ కెప్టెన్, ప్రస్తుత హెడ్ కోచ్ డారెన్ సామీ కావడం గమనార్హం. 2011, జూన్ 11న నార్త్ సౌండ్‌లో జరిగిన మ్యాచ్‌లో సామీ ఈ ఫీట్ సాధించాడు. ఆ తర్వాత 2013, జనవరి 27న ఇంగ్లండ్ ఫాస్ట్ బౌలర్ టిమ్ బ్రెస్నన్ కూడా కోహ్లీని తొలి బంతికే ఔట్ చేశాడు.ఓవరాల్‌గా వన్డేల్లో కోహ్లీ డకౌట్ కావడం 19వ సారి. భారత్ తరఫున వన్డేల్లో అత్యధిక సార్లు డకౌట్ అయిన బ్యాటర్ల జాబితాలో కోహ్లీ, సచిన్ టెండూల్కర్ టాప్-2లో ఉన్నారు. సచిన్ 463 వన్డేల్లో 20 సార్లు డకౌట్ కాగా.. కోహ్లీ 317 మ్యాచ్‌ల్లో 19 సార్లు డకౌటయ్యాడు. మాజీ పేసర్ జవగల్ శ్రీనాథ్ కూడా తన వన్డే కెరీర్‌లో 19 సార్లు డకౌట్‌గా వెనుదిరిగాడు.ఈ సిరీస్ తొలి మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ భారీ శతకంతో చెలరేగిన సంగతి తెలిసిందే. శుభ్‌మన్ గిల్ అయితే ఒక సెంచరీ, డబుల్ సెంచరీతో సత్తా చాటాడు. ఈ మ్యాచ్‌కు టీమిండియా మూడు మార్పులతో బరిలోకి దిగింది. నితీష్ కుమార్ రెడ్డి, మహమ్మద్ సిరాజ్ రీఎంట్రీ ఇవ్వగా.. అన్షుల్ కంబోజ్ అరంగేట్రం చేశాడు. ప్రసిధ్ కృష్ణ గాయంతో జట్టుకు దూరమవడంతో అతని స్థానంలో అన్షుల్ కంబోజ్‌కు అవకాశం దక్కింది. అకిబ్ నబీ స్థానంలో సిరాజ్ బరిలోకి దిగాడు. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే బ్యాటింగ్ ఎంచుకున్నట్లు టాస్ సందర్భంగా శుభ్‌మన్ గిల్ తెలిపాడు.




# సన్ రైజర్స్ హైదరాబాద్‌లో కెప్టెన్సీ రగడ!?

ఐపీఎల్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ అత్యంత నిలకడైన జట్టనే పేరుంది. గతంలో తమ బౌలింగ్‌తో 150 పరుగుల టార్గెట్‌ను కూడా చాలా సార్లు డిఫెండ్ చేసుకుంది. అయితే 2020 నుంచి సన్ రైజర్స్ ఆట గాడి తప్పింది. 2023 వరకు పేలవ ప్రదర్శన చేసింది. జట్టుకు పెద్దగా పాపులారిటీ కూడా కనిపించలేదు. అయితే 2024 నుంచి సన్ రైజర్స్ హైదరాబాద్ పేరు మార్మోగింది. దూకుడైన ఆటతో అదరగొట్టింది. ముఖ్యంగా అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, క్లాసెన్, ప్యాట్ కమిన్స్‌లు సన్ రైజర్స్‌కు ఎనలేని క్రేజ్‌ను తీసుకొచ్చారు. గత మూడు సీజన్లలో జట్టుకు విపరీతమైన ఫాలోయింగ్ పెరిగింది. ఇతర రాష్ట్రాల్లో కూడా ఫ్యాన్స్ ఏర్పడ్డారు. అయితే తాజాగా సన్ రైజర్స్ హైదరాబాద్‌లో ముసలం మొదలైనట్లు వార్తలు వస్తున్నాయి. డాషింగ్ ప్లేయర్ సన్ రైజర్స్ హైదరాబాద్ నుంచి బయటకు వెళ్లేందుకు సిద్ధమైనట్లు కూడా వార్తలు వస్తున్నాయి. కెప్టెన్సీ విషయంలో సదరు ప్లేయర్ అసంతృప్తితో ఉన్నట్లు దాంతో అతడు జట్టును వీడేందుకు సిద్ధమైనట్లు వార్తలు వస్తున్నాయి.ఈ ఏడాది ఐపీఎల్ సీజన్‌లో సన్ రైజర్స్ మొదట్లో ఆడిన మ్యాచ్‌లకు ప్యాట్ కమిన్స్ అందుబాటులో లేడు. దాంతో ఇషాన్ కిషన్‌ను కెప్టెన్‌గా.. అభిషేక్ శర్మను వైస్ కెప్టెన్‌గా మేనేజ్‌మెంట్ ఎంపిక చేసింది. కెప్టెన్‌గా ఇషాన్ కిషన్ ఆకట్టుకున్నాడు. అయితే తనకు కాకుండా ఇషాన్ కిషన్‌కు కెప్టెన్సీ ఇవ్వడంపై అభిషేక్ శర్మ గుర్రుగా ఉన్నట్లు సమాచారం.దాంతో అభిషేక్ శర్మ సన్ రైజర్స్ హైదరాబాద్‌ను వీడేందుకు సిద్ధమైనట్లుగా వార్తలు వస్తున్నాయి. ఈ విషయం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అయితే ఇవన్నీ అవాస్తవాలు అంటూ సన్ రైజర్స్ హైదరాబాద్ మేనేజ్‌మెంట్ క్లారిటీ ఇచ్చినట్లు కూడా వార్తలు వస్తున్నాయి.అభిషేక్ శర్మ కెప్టెన్సీ విషయంలో నిజంగా అసంతృప్తిగా ఉంటే మాత్రం అది అతడి కెరీర్‌ను నాశనం చేసే అవకాశాలు ఉన్నాయి. ఎందుకంటే ఇషాన్ కిషన్‌కు కెప్టెన్‌గా ఎంతో అనుభవం ఉంది. అభిషేక్ శర్మ అలా కాదు. ఇక ఆరెంజ్ ఆర్మీకి అభిషేక్ శర్మ అంటే ఎనలేని ప్రేమ. అతడు జట్టును వీడితే మాత్రం అది ఆరెంజ్ ఆర్మీ అభిమానులకు బ్యాడ్ న్యూస్ అనే చెప్పాలి.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సినిమా

CINEMA



# ఆదర్శ కుటుంబం రిలీజ్ వాయిదా..

విక్టరీ వెంకటేష్, శ్రీనిధి శెట్టి, నారా రోహిత్, నివేదా పేతురాజ్, రావు రమేష్, సత్య బ్రహ్మాజీ నటించిన చిత్రం ఆదర్శ కుటుంబం. ఈ సినిమాకు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహించారు. హారిక హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై ఎస్ రాధాకృష్ణ నిర్మించారు. శ్రీమతి మమతా సమర్పించారు. ఈ సినిమా సాంకేతిక విభాగాల వివరాల్లోకి వెళితే.. మ్యూజిక్: ఎస్ తమన్, సినిమాటోగ్రఫీ: రవి కే చంద్రన్, ఎడిటర్: నవీన్ నూలీ, ఆర్ట్ డైరెక్టర్: ఏఎస్ ప్రకాశ్, స్టంట్స్: కెవిన్ కుమార్ తమ బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సినిమా అక్టోబర్ 9వ తేదీన రిలీజ్ కావాల్సి ఉంది. కానీ ఈ సినిమా విడుదలను వాయిదా వేస్తున్నట్టు నిర్మాత నాగవంశీ అధికారికంగా ప్రకటించారు. ఆదర్శ కుటుంబం సినిమా గురించిన సర్‌ప్రైజ్‌లు ఏమీ చెప్పడం లేదు. రాత్రి నుంచి మాపై సోషల్ మీడియాలో వేసుకొంటున్నారు. నాలుగు రోజుల క్రితమే తప్పకుండా రిలీజ్ అవుతుందని చెప్పాం. కానీ ఆదివారం ఉదయం వరకు 4, లేదా 5 రోజులు ల్యాగ్‌లో ఉన్నాం. అప్పటికీ సినిమా తీసుకు రావొచ్చని అనుకొన్నాం. కానీ ఫ్రైడ్ మార్నింగ్ సినిమా రిలీజ్ అయితే మేము కూడా థియేటర్లోనే చూడాల్సిన పరిస్థితి ఉంది. నిన్న మార్నింగ్ వరకు ఓవర్సీస్ మార్కెట్‌కు కంటెంట్ ఇవ్వలేకపోయాం. అందుకే ఈ సినిమా రిలీజ్ వాయిదా వేయాలని అనుకొంటున్నాం అని నాగవంశీ తెలిపారు. ఈ సినిమాను సేఫ్ ప్రాజెక్టుగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నాం. ఆ తర్వాత కూడా సినిమా నచ్చుతుందా? లేదా? అనేది వేరే విషయం. ఈ సినిమాలో ఏ ఒక్క సీన్ కూడా వేలెత్తి చూపకుండా, విమర్శలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అనుకొన్నాం. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు, ధాని వల్ల భయం వల్ల మేము సరైన ప్రాజెక్ట్ ఇవ్వలేకపోతున్నాం అని ఆయన అన్నారు. ఈ సినిమా విషయంలో ముందే జాగ్రత్త పడి ఉంటే.. అక్టోబర్ 9వ తేదీకి వేరే సినిమాలు వచ్చి ఉండేవేమో. అలా చేయలేకపోయినందుకు సారీ. వెంకటేష్ ఫ్యాన్స్ నుంచి పబ్లిసిటీ సరిపోలేదనే ఫిర్యాదు కూడా ఉంది. అలాగే తమన్ బీజీగా ఉండటంతో ట్రైలర్ కూడా రెడీ కాలేదు. నాలుగు రోజుల ముందు సినిమాను వాయిదా వేయడం సరికాదు.

# నాకు ఎవరూ ఏ గిఫ్ట్ ఇవ్వలేదు

ఐటీ సోదాల నేపథ్యంలో తన పేరును ప్రస్తావించడంపై హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ స్పందించారు. ఆ సోదాలతో తనకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. వాస్తవాలు తెలుసుకుని మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె అన్నారు. ఈ మేరకు ఇన్?స్టాగ్రామ్?లో సుదీర్ఘమైన స్టేట్?మెంట్ రిలీజ్ చేశారు. ఇటీవల జరిగిన ఐటీ సోదాలతో తనకు ఎలాంటి సంబంధం లేదని రకుల్? ప్రీత్ సింగ్ తెలిపారు. 'నాది ఆర్మీ నేపథ్యం ఉన్న కుటుంబం. నేను ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చాను. బాధ్యతాయుత పౌరురాలిగా 20 ఏళ్ల వయసు నుంచే టాక్స్ కడుతున్నాను. వ్యక్తిగతంగా గానీ, ఏ ఇతర నిర్మాణ సంస్థ తరఫున గాని నేను ఎలాంటి అక్రమ విదేశీ లావాదేవీల్లో పాలుపంచుకోలేదు. దేశ విదేశాల్లో ఎవరి పేరు మీద నాకు బినామీ ఆస్తులు లేవు. నాకు ఎవరూ ఎలాంటి ఆస్తులను గిఫ్ట్?గా ఇవ్వలేదు. అలాంటి కాస్ట్?లీ గిఫ్ట్?లను ఎవరైనా ఇచ్చినా సరే తీసుకోకూడదన్నది నా నియమం' అని రకుల్ ప్రీత్?సింగ్ తనపై వచ్చిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. కాగా, గతనెల 29న ముంబయిలో ఆమె మామ, నిర్మాత వాసు భగ్నానీ, పనోరమా స్టూడియోస్‌కు సంబంధించిన పలు ప్రాంతాల్లో ఐటీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. అయితే ఆ సోదాలను తనకు లింక్? చేస్తుండడంపై ఆమె తాజాగా స్పందించడం ప్రస్తుతం హాట్ టాపిక్?గా మారింది.తెలుగుతో పాటు పలు భాషల్లో వరుస సినిమాలు చేసిన రకుల్ ప్రీత్ సింగ్, నిర్మాత జాకీ భగ్నానీని 2024లో వివాహం చేసుకున్నారు. జాకీ భగ్నానీ ప్రముఖ నిర్మాత వాసు భగ్నానీ కుమారుడు. ఇక వాసు భగ్నానీ బాలీవుడ్‌లో ప్రముఖ నిర్మాతగా గుర్తింపు పొందారు. ఆయన కుటుంబానికి చెందిన పూజా ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ ద్వారా ఎన్నో సినిమాలు నిర్మించారు. 'హీరో నంబర్ 1', 'బీవీ నంబర్ 1', 'బడే మియా ఛోటే మియా', 'రెహ్నా హై తేరే దిల్ మే' వంటి చిత్రాల నిర్మాణంలో ఆయన భాగస్వామిగా ఉన్నారు. పనోరమా స్టూడియోస్? సంస్థ హిందీ చిత్ర పరిశ్రమలో నిర్మాణం, పంపిణీ రంగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. అజయ్ దేవగణ్ నటించిన 'దృశ్యం' చిత్రాలతో పాటు 'రైడ్', 'మిషన్ రాణిగంజ్' వంటి సినిమాలతో ఆ సంస్థకు సంబంధం ఉంది. ఇటీవల అధికారులు సంస్థకు సంబంధించిన ఆర్థిక పత్రాలు, ప్రాజెక్టులకు వచ్చిన నిధులు, ఖర్చులు, విదేశీ లావాదేవీల వివరాలను పరిశీలించినట్లు సమాచారం. అయితే ఏయే లావాదేవీలపై అనుమానాలు ఉన్నాయనే విషయాన్ని మాత్రం అధికారులు ఇప్పటివరకు అధికారికంగా వెల్లడించలేదు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ప్రభుత్వ బాలికల కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు





గద్వాల టౌన్ అక్షరకలం:

గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ పుష్పగుచ్ఛం అందించి ఆమెకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, అధ్యాపకులు, మున్సిపల్ చైర్‌పర్సన్ తుమ్మల జయలక్ష్మి యాదవ్‌తో కలిసి బండ్ల జ్యోతి బతుకమ్మను ఎత్తుకొని, పాటలకు నృత్యాలు చేశారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. బండ్ల జ్యోతి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మహిళలకు ఎంతో ప్రత్యేకమైనదని అన్నారు. దసరా సెలవుల నేపథ్యంలో ముందుగానే కళాశాలలో బతుకమ్మ వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. బతుకమ్మ, దేవి శరన్నవరాత్రులు, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గౌరమ్మ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి హృదయరాజ్, మాజీ ఆలయ కమిటీ డైరెక్టర్ రాధారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాన్యవర్ శ్రీ కాన్షిరాం 20వ వర్ధంతి వేడుకలు



అక్షరకలం బీబీనగర్

?బీబీనగర్ మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ (డీస్పీ ), బీసీ ఏస్సీ ఎస్టీ జేఏసీ సంయుక్త ఆధ్వర్యంలో బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, మాన్యవర్ శ్రీ కాన్షిరాం 20వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు కాన్షిరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీస్పీ జిల్లా ఉపాధ్యక్షులు సందెల మహేష్ మహారాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెలువర్తి శ్రీకాంత్ మహారాజ్, మండల నాయకులు పొట్ట నరేష్, పొట్ట సంజీవ, లక్ష్మినారాయణ, అలాగే బీబీనగర్ మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు పొట్ట బాలరాజు, భరత్ కుమార్, రఘుపతి, పొట్ట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన సర్పంచ్ సిద్ధగోని శ్రీకాంత్ గౌడ్



అక్షరకలం బీబీనగర్

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని రాఘవాపురం గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీభువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో, పిఎసిఎస్ చైర్మన్ పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్ ఆధ్వర్యంలో, రాఘవాపురం గ్రామ సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్ సహకారంతో గ్రామానికి చెందిన గొలనుకొండ పద్మ కు రూ. 8,500 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మేకల కుమారస్వామి, అంబటి జంగయ్య,సిద్దగోని యాదగిరి,రక్తని జంగయ్య, గొలనుకొండ మురళి, అంబటి మహేష్, గొలనుకొండ తేజ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకోవాలి..తాటికొండ సీతయ్య

తుంగతుర్తి అక్టోబర్ 9( అక్షర కలం)

అర్హులైన పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య పిలుపునిచ్చారు. రావులపల్లి ఎక్స్ రోడ్డు తండాలో పట్టభద్రులు, పార్టీ నాయకులతో కలిసి ఆయన ఓటరు నమోదు ప్రక్రియపై చర్చించారు. ఈ సందర్భంగా తాటికొండ సీతయ్య మాట్లాడుతూ.. అక్టోబర్ 2023 నాటికి డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వ విధానాలను ప్రశ్నించేందుకు పట్టభద్రుల ఓటు హక్కు కీలకమని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్



పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని అన్నారు. ప్రతి అర్హుడైన పట్టభద్రుడు ఓటు నమోదు ప్రక్రియలో పాల్గొని ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రులు గోపాల్ నాయక్, వెంకన్న నాయక్‌తో పాటు నాయకులు పులాని నాయక్, హేమా నాయక్, విజయ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వరి రైతులకు శుభవార్త

## ధాన్యానికి మద్దతు ధరతో పాటు సన్న రకాలకు రూ.500 బోనస్

## జిల్లాలో 77 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

## -గ్రేడ్-ఏ రకానికి రూ. 2,461, సాధారణ రకానికి రూ. 2,441 మద్దతు ధర

## -ఏడు రకాల సన్న ధాన్యాలకు క్వింటాల్‌కు రూ. 500 అదనపు ప్రోత్సాహకం

## -క్వింటాల్‌పై హమాలీ ఛార్జీ రూ. 45 మాత్రమే.. అదనంగా వసూలు చేస్తే చర్యలు

## కొనుగోలు కేంద్రాల సిబ్బందికి డీఆర్‌డీఓ శేఖర్ రెడ్డి దిశానిర్దేశం

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

వానాకాలం (ఖరీఫ్) 2026-27 సీజన్‌కు సంబంధించి జిల్లాలోని రైతుల నుంచి వరి ధాన్యాన్ని పారదర్శకంగా, మద్దతు ధరకు సేకరించేందుకు జిల్లా యంత్రాంగం పక్కా ప్రణాళికతో ముందడుగు వేస్తోంది. డీఆర్‌డీఏ - సెర్ప్ ఆధ్వర్యంలో మహిళా సంఘాల ద్వారా నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రతినిధులు, వీవో





అధ్యక్షురాళ్లు, వీవోఏలకు నల్లగొండలోని టీటీడీసీ సమావేశ మందిరంలో ఒకరోజు సమగ్ర శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డీఆర్‌డీఓ) వై. శేఖర్ రెడ్డి హాజరై, ధాన్యం సేకరణలో పాటించాల్సిన నిబంధనలు, రైతులకు కల్పించాల్సిన సౌకర్యాలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ ఏడాది ధాన్యానికి మద్దతు ధరలను ప్రకటించింది.

?గ్రేడ్ - ఏ రకం: క్వింటాల్‌కు రూ. 2,461,

?సాధారణ రకం: క్వింటాల్‌కు రూ. 2,441,

?సన్న ధాన్యం ప్రోత్సాహకం (రూ. 500 అదనం): ప్రభుత్వం గుర్తించిన 7 రకాల సన్న ధాన్యాలు --- సిద్ధి (డబ్ల్యూ జి యల్ 2-7300), సాంబమసూరి (బీపీటీ 5204), తెలంగాణ సోన ( ఆర్ఎన్ఆర్ 15048), కునారం వరి-2 ( కేఎన్ఎ 1638), హెచ్.యం.టి.సోన, జై శ్రీరాం, జేఎన్ఎం -7715/ కేఎన్ఎమ్ -7715 రకాలకు మద్దతు ధరతో పాటు అదనంగా క్వింటాల్‌కు రూ. 500 ప్రోత్సాహకం ఇవ్వనున్నారు.

-రైతులు పాటించాల్సిన నాణ్యతా ప్రమాణాలు...

పీపీసీకి తీసుకొచ్చే ధాన్యం తాలు, మట్టి పెడ్డలు లేకుండా ప్యాడీ క్లీనర్ ద్వారా శుభ్రపరిచి ఉండాలి.

?ధాన్యంలో తేమ శాతం 17% లోపు తప్పనిసరిగా ఉండాలి. వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈవో ) నాణ్యతా ప్రమాణాలను ( ఎఫ్ ఏ క్యూ ) ధ్రువీకరించిన తర్వాతే తూకం వేయడం జరుగుతుంది.

పీపీసీల నిర్వహణ - కఠిన నిబంధనలు..

పారదర్శక తూకం.. ధాన్యాన్ని తూకం వేసే ముందు వెయింగ్ మిషన్‌పై 20 కిలోల బాటును ఉంచి రైతులకు ఖచ్చితత్వాన్ని చూపించాలి. ప్రతి బస్తాకు 40 కిలోల 700 గ్రాములు మాత్రమే తూకం వేయాలి.

?హమాలీ ఛార్జీలు.. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం క్వింటాల్‌కు రూ. 45 మాత్రమే వసూలు చేయాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ అదనంగా డబ్బులు గానీ, ధాన్యం గానీ తీసుకోరాదని డీఆర్‌డీఓ కఠినంగా హెచ్చరించారు.

--వేగవంతమైన చెల్లింపులు...

లారీ అన్‌లోడ్ అయిన మరుసటి రోజే ట్రక్ చిట్ ఆధారంగా ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసి, రైతులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలి.

?గ్రామ స్థాయిలో ముగ్గురితో పర్యవేక్షణ కమిటీ.

?కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సజావుగా సాగేందుకు పీపీసీ ఇంచార్జ్, పంచాయతీ కార్యదర్శి, ఏఈఓ/సర్వేయర్‌లతో గ్రామ స్థాయిలో పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీఓ ఎం. శ్రవణ్ కుమార్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఎ. మాధవి, కోశాధికారి వై. సునీత, డీపీఎం పి. వీరయ్య, డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు మరియు మార్కెటింగ్ ఎస్.సి.ఆర్.పి.లు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగుతో రైతులకు అదనపు ఆదాయం

చిట్యాల, అక్టోబర్ 9 (అక్షర కలం)

ప్రత్యామ్నాయ పంటల సాగుతో రైతులకు అదనపు ఆదాయం వస్తుందని నల్లగొండ జిల్లా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ప్రాజెక్టు డైరెక్టర్ సుదర్శని సూచించారు. ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించడం ద్వారా మెరుగైన దిగుబడులు సాధించడంతో పాటు అధిక లాభాలు పొందవచ్చని పేర్కొన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి



గ్రామంలో శుక్రవారం రైతులకు వ్యవసాయ పద్ధతులు, పంటల యాజమాన్యంపై ఆమె అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వరి, పత్తి పంటలతో పాటు స్థానిక పరిస్థితులకు అనుకూలమైన ఇతర పంటలను సాగు చేసేందుకు రైతులు ఆసక్తి చూపాలని సూచించారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను అవలంబిస్తూ ప్రత్యామ్నాయ పంటల సాగు, వాటి యాజమాన్య విధానాలపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. వరి పంటలో చీడపీడలు, పత్తి పంటలో తెగుళ్ల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పంటలకు తెగుళ్లు సోకినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వ్యవసాయ శాఖ అధికారుల సలహాలతో తగిన నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవడంతో పాటు, ఎరువులను సిఫార్సు చేసిన మోతాదులోనే వినియోగించాలని పేర్కొన్నారు. సరైన పంటల యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా పెట్టుబడి ఖర్చులను తగ్గించుకొని ఆశించిన దిగుబడులు పొందవచ్చని సుదర్శని వివరించారు. రైతులు వ్యవసాయ శాఖ అందించే సాంకేతిక సూచనలు, సలహాలను పాటిస్తూ లాభదాయకమైన వ్యవసాయం దిశగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మ బీటీఎం తోటకూరి రమేష్‌తో పాటు రైతులు గుత్తా రవీందర్, ఈరటి లవకుమార్, చలమల్ల వెంకట్ రెడ్డి, గుత్తా రాఘవులు, వెంకట్ రెడ పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలతో పంటలు నష్టం: మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్.. కామేపల్లి గేట్ సబ్‌స్టేషన్ పరిశీలన

అక్షరకలం దేవరకొండ



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విధిస్తున్న విద్యుత్ కోతల వల్ల వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో పడిందని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ విమర్శించారు. శుక్రవారం నల్గొండ జిల్లా డిండి మండలం కామేపల్లి గేట్ వద్ద రైతులతో కలిసి ఆయన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను పరిశీలించి, విద్యుత్ సరఫరా తీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సాగునీరు అందక, విద్యుత్ సరఫరా సరిగా లేక పంటలు కళ్లముందే ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు పొట్ట దశలో ఉన్నందున నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించాలి. కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో వెంటనే కొత్తవి ఏర్పాటు చేయాలి. నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం తక్షణమే పరిహారం చెల్లించాలి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షులు రాజీనేని వెంకటేశ్వర్ రావు, పాక్స్ చైర్మన్ మాధవరం శ్రీనివాస్ రావు, సర్పంచ్ మాల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిఐ అమలులో నల్గొండ 'ఫస్ట్ క్లాస్' !

## --సమాచార హక్కు చట్టం అమలులో నల్గొండ జిల్లాకు రాష్ట్రస్థాయి అవార్డు

## --గవర్నర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్న నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

సమాచార హక్కు చట్టాన్ని నల్గొండ జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడంలో జిల్లా అధికారులు ,పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లు, సహాయ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ల కృషి వల్లనే జిల్లాకు అవార్డు వచ్చిందని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. సమాచార హక్కు చట్టం అమలులో భాగంగా నల్గొండ జిల్లాలో సమాచార హక్కు చట్టం సెక్షన్ 4 (1) బి కింద సమాచారాన్ని స్వచ్ఛందంగా వెల్లడించడంలో ఉత్తమ పనితీరు కనబరిచినందుకుగాను శుక్రవారం జిల్లా కలెక్టర్ హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ్ ప్రతాప్ శుక్ల చేతులమీదుగా అవార్డుతో పాటు, జ్ఞాపికను అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని అధికారులు, సిబ్బంది, ఆయా శాఖలలో సమాచార హక్కు చట్టాన్ని అమలు చేస్తున్న పిఐఓ లు, ఏపీఐవోల కృషి వల్లనే ఈ అవార్డు వచ్చినట్లు తెలిపారు. అలాగే సమాచార హక్కు చట్టం కింద కేసులను పరిష్కరించడంలో కూడా నల్గొండ జిల్లా రాష్ట్రంలో 2 వ స్థానంలో ఉందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అధికారులందరూ ఇంకా బాగా పని చేస్తే కేసుల పరిష్కారంలో మొదటి స్థానంలో నిలుస్తామని, ఆ విధంగా అధికారులు, సిబ్బంది అందరూ కృషి చేయాలని ఆయన కోరారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# అంజన్న సన్నిధిలో నిద్రించేదెలా..?

భక్తులు ఉంటున్న శిథిలావస్థకు చేరిన రేకుల షెడ్డు ఇదే..

శిథిలావస్థలో ఉన్న రేకుల షెడ్డే ఆధారం

అరకొర వసతులతో ఇబ్బంది పడుతున్న భక్తజనం

వసతుల కల్పనపై దృష్టిసారించని అధికారులు





అక్షరకలం/మల్యాల :

కొండగట్టు అంజన్న ఆలయం ఆవరణలో నిద్రిస్తే శారీరక, మానసిక రుగ్మతలు నయమవుతాయని భక్తుల విశ్వాసం. ఎత్తైన వృక్షాలు.. వివిధ రకాల వనమూలికలతో స్వచ్ఛమైన గాలి భక్తులకు ఉపశమనం కలిగిస్తాయి. ఇలాంటి వాతావరణంలో నిద్రించేందుకు దూరప్రాంతాల నుంచి భారీగా తరలివస్తుంటారు. నిత్యం ఉదయం 7గంటలకు, సాయంత్రం 6గంటలకు స్వామివారికి హారతి ఇస్తూ.. మధ్యాహ్నం, సాయంత్రం భజనలు చేస్తూ సేవలో తరిస్తారు. కానీ వారికి వసతి లేకపోవడంతో శిథిలమైన రేకుల షెడ్డు ఆధారమవుతోంది. అది కూడా చిల్లులు పడి, కూలేందుకు సిద్ధంగా ఉంది. చుట్టూ పిచ్చిమొక్కలు, అపరిశుభ్రత పరిసరాల మధ్య భక్తులు కాలం వెళ్లదీస్తున్నారు. సౌకర్యాల కల్పనను అధికారులు పట్టించుకోకపోవడతో ఇబ్బంది పడుతున్నారు. మరుగుదొడ్లు అందుబాటులో లేవు. స్నానం చేసేందుకు నిత్యం సులభ్ కాంప్లెక్సో డబ్బులు చెల్లించాల్సి వస్తోందని చెబుతున్నారు.

# బస్వాపూర్ నిర్వాసితులకు అండగా ప్రజా ప్రభుత్వం

-- ఇంటి స్థలాల పట్టాల పంపిణీలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

అక్షరకలం యాదాద్రి భువనగిరి



?యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం దాతర్‌పల్లి గ్రామ సమీపంలో బస్వాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులైన లప్ప నాయక్ తండా వాసులకు ఇంటి స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. రూ. 26.50 కోట్ల వ్యయంతో పునరావాస చర్యలు చేపట్టి, నిర్వాసితులకు 250 ప్లాట్లను పంపిణీ చేశారు.? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఈ ప్రాంత నిర్వాసితులకు ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ప్రత్యేక కోటా ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ పునరావాస ప్రాంతంలో పూర్తిస్థాయిలో ఇళ్ల నిర్మాణం పూర్తయిన తర్వాతే పాత తండాను ఖాళీ చేయిస్తామని, ఇక్కడి నివాసాలను 'మినీ బంజారాహిల్స్' లాగా సకల వసతులతో అభివృద్ధి చేస్తామని తెలిపారు.?స్పష్టమైన భరోసా: పాత తండాను ఖాళీ చేయించిన తర్వాతే రిజర్వాయర్‌లో టీఎంసీ నీటి మట్టాన్ని పెంచుతామని, భూములు త్యాగం చేసిన కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు లప్ప నాయక్ తండా నిర్వాసిత కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

# రైతన్న రాజ్యం

--నల్లగొండ మార్కెట్ కమిటీ ఎన్నిక

-- చైర్‌పర్సన్‌గా బైరెడ్డి హేమలత నియామకం

-- పాలకవర్గానికి అభినందనలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

నల్లగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. చైర్‌పర్సన్‌గా బైరెడ్డి హేమలత వెంకటరెడ్డి (ఓసీ మహిళ), వైస్ చైర్మన్‌గా వడ్డేపల్లి శ్రీరాములుతో పాటు 18 మంది సభ్యులతో కూడిన కమిటీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీ రెండేళ్ల పాటు పదవిలో కొనసాగనుంది. నూతన పాలకవర్గానికి రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అభినందనలు తెలిపారు.

## -రైతన్నకు భరోసా -- మార్కెట్ పురోగతి...

నూతన కమిటీ రాకతో మార్కెట్ యార్డులో ధాన్యం నిల్వ షెడ్ల నిర్మాణం, తాగునీరు, విశ్రాంతి గదుల ఏర్పాటు వేగవంతం కానుంది. ఈ-నామ్ ద్వారా పారదర్శక వేలం పాటలు నిర్వహించి దళారుల వ్యవస్థకు ముగింపు పలకాలని కమిటీ భావిస్తోంది. తూకాల్లో అక్రమాలు, అదనపు తరుగు తీయడం వంటి సమస్యలపై కఠిన నిఘా ఉంచడంతో పాటు, గిట్టుబాటు ధర దక్కేలా చర్యలు తీసుకోనున్నారు. పంట విక్రయించిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా పర్యవేక్షించి, నల్లగొండ మార్కెట్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కొత్త కమిటీ అడుగులు వేయనుంది.



# టీబీ ముక్త్ గ్రామ పంచాయతీగా సైదాపూర్ ఎంపిక.. సర్పంచ్ రాధిక రామగౌడ్‌ను అభినందించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..



సంగారెడ్డి నియోజకవర్గంలోని సైదాపూర్ గ్రామ పంచాయతీ టీబీ ముక్త్ గ్రామ పంచాయతీగా ఎంపిక కావడం పట్ల ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాధిక రామగౌడ్ సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. అనంతరం సర్పంచ్ రాధిక రామగౌడ్ ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. గ్రామాన్ని టీబీ రహిత గ్రామంగా తీర్చిదిద్దడంలో కృషి చేసిన గ్రామ పంచాయతీ పాలకవర్గం, ఆరోగ్య సిబ్బంది, సంబంధిత అధికారుల సేవలను ఆయన ప్రశంసించారు. ప్రజారోగ్య పరిరక్షణలో గ్రామాల పాత్ర కీలకం అని పేర్కొంటూ, గ్రామస్థులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, టీబీ లక్షణాలను ముందుగానే గుర్తించడం, బాధితులకు సకాలంలో వైద్య సేవలు అందేలా చూడటం వంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని సూచించారు. సైదాపూర్ గ్రామం సాధించిన ఈ గుర్తింపు ఇతర గ్రామ పంచాయతీలకు స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# మర్రిగూడం గ్రామంలో 'స్మార్ట్ రేషన్ కార్డుల' పంపిణీ

--అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డులు అందజేస్తాం సర్పంచ్ సింధు సమ్రాట్



అక్షరకాలం నల్గొండ

త్రిపురారం మండలం మర్రిగూడం గ్రామ లబ్ధిదారులకు రేషన్ సేవలను మరింత సులభతరం చేసేందుకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం వైభవంగా ప్రారంభమైంది. అర్హులైన ప్రజలందరూ వెంటనే స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి తమ స్మార్ట్ రేషన్ కార్డులను తీసుకెళ్లాలని గ్రామ ప్రజాప్రతినిధులు మరియు అధికారులు సూచించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బిట్టు సింధు సమ్రాట్, ఉప సర్పంచ్ గొల్లా దీపిక సత్యం మాట్లాడుతూ... ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పంపిణీ ప్రక్రియ వేగవంతంగా పూర్తయ్యేలా పంచాయతీ కార్యాలయం వద్ద అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. లబ్ధిదారులు తమ గుర్తింపు ఆధారాలతో వచ్చి కార్డులను పొందవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఎన్. నిరంజన్, పాలకవర్గ సభ్యులు, వార్డు మెంబర్లు, పంచాయతీ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

వీణవంక, అక్టోబర్ 9 ( అక్షర కలం ):




వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ ఎం. కుమార్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని విద్యార్థినీ విద్యార్థులు ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొని సంబరాలను జరుపుకున్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించారు. సంప్రదాయ పాటలు పాడుతూ కళాశాల ప్రాంగణంలో పండుగ శోభను నింపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం. కుమార్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతి ప్రేమకు, సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని పేర్కొన్నారు. విద్యార్థుల్లో మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు ఐక్యత, సోదరభావం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకుడు నాగవెల్లి రామ్మోహన్, సీనియర్ అధ్యాపకులు, ఇన్‌చార్జి భాస్కర్, కత్తెరసాల శోభన్‌బాబు, జైపాల్‌రెడ్డి, అధ్యాపకులు రవీందర్, కల్పన, శైలజ, స్వప్న, అరుణ, సుమలత, బోధనేతర సిబ్బంది ఎం.డి. తాజోద్దీన్, జమీల్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దసరా సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలు తీసుకోవాలి

గద్వాల టౌన్ అక్షరకలం:

దసరా సెలవుల్లో తరగతులు నిర్వహించే ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రక్షణ సేన విద్యార్థి విభాగం (టీఆర్ఎస్వీ) నాయకులు వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గద్వాల జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సెలవులను పాఠశాలల యాజమాన్యాలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. స్పెషల్ క్లాసుల పేరుతో విద్యార్థులను పాఠశాలలకు పిలిపించి ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. పండుగను కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకునేందుకు విద్యార్థులకు అవకాశం కల్పించాలని సూచించారు. విద్యాశాఖ అధికారులు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్వీ నాయకులు అభినయ్ తదితరులు పాల్గొన్నారు.



# భీంపురంలో ప్రభుత్వ భూమిపై వివాదం

381 సర్వే నంబర్‌పై సమగ్ర సర్వే చేయాలని సర్పంచ్ డిమాండ్

గద్వాల్ టౌన్ అక్షరకలం:

ధరూర్ మండలం భీంపురం గ్రామానికి ఆనుకుని ఉన్న 381 సర్వే నంబర్ ప్రభుత్వ భూమిపై వివాదం నెలకొంది. ప్రభుత్వ భూమిలో కొంతమంది ప్రైవేటు వ్యక్తులు ప్లాట్లు చేసి విక్రయిస్తున్నారంటూ గ్రామ సర్పంచ్ ఆరోపించారు. గ్రామపంచాయతీ, మహిళా సమాఖ్య, అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణానికి స్థలం అవసరమవడంతో ప్రభుత్వ భూమిని సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని అధికారులను కోరుతున్నారు.
స్థలాన్ని పరిశీలించి ప్రభుత్వ భూమిని గుర్తించాలని కోరిన సందర్భంలో కొందరు వ్యక్తులు తనతో దురుసుగా వ్యవహరించి సవాల్ చేసినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ విషయంపై మండల రెవెన్యూ అధికారులకు పలుమార్లు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదని పేర్కొన్నారు.
ఇటీవల కలెక్టర్ కార్యాలయంలోనూ ఫిర్యాదు చేయగా, ఎంపీడీవోకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ క్షేత్రస్థాయిలో చర్యలు కనిపించడం లేదని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. 381 సర్వే నంబర్‌పై పూర్తిస్థాయి సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమికి హద్దులు ఏర్పాటు చేయాలని, ఆక్రమణలు ఉన్నట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.



గ్రామపంచాయతీ, మహిళా సమాఖ్య, అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయించేలా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ వ్యవహారంలో పూడూరు సంజీవులు, కొంటే గోపాల్, గాళ్ల రాజశేఖర్ తదితరులపై సర్పంచ్ ఆరోపణలు చేశారు.

# దసరా సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలు తీసుకోవాలి

డీఈవోకు టీఆర్ఎస్వీ నాయకుల వినతి

గద్వాల టౌన్ అక్షరకలం:

దసరా సెలవుల్లో తరగతులు నిర్వహించే ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రక్షణ సేన విద్యార్థి విభాగం (టీఆర్ఎస్వీ) నాయకులు వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గద్వాల జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సెలవులను పాఠశాలల యాజమాన్యాలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. స్పెషల్ క్లాసుల పేరుతో విద్యార్థులను పాఠశాలలకు పిలిపించి ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. పండుగను కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకునేందుకు విద్యార్థులకు అవకాశం కల్పించాలని సూచించారు. విద్యాశాఖ అధికారులు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్వీ నాయకులు అభినయ్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులకు శ్రీకారం.. పేదల సొంతింటి కలకు సాకారం

## .. జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**రాయికల్ అక్టోబర్ 9(అక్షర కలం):**

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. రాయికల్ మండలంలోని సింగరావుపేట, కొత్తపేట గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.

సింగరావుపేట గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న లోవోల్టేజీ సమస్య పరిష్కారానికి ఏర్పాటు చేసిన 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు. విద్యుత్ సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులు తొలగి ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం, వ్యవసాయశాఖ అధికారులు సూచించే మార్గదర్శకాలను పాటిస్తూ ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని, తద్వారా పంట నష్టాలను తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక, వ్యవసాయ, గృహ అవసరాలకు విద్యుత్ వినియోగం పెరిగిందని, సెప్టెంబర్‌లో విద్యుత్ వినియోగం రికార్డు స్థాయికి చేరిందని తెలిపారు. అధిక ధరకు యూనిట్‌కు రూ.14 చొప్పున కొనుగోలు చేసినా విద్యుత్ లభ్యత సవాలుగా మారుతోందని పేర్కొన్నారు. అయినప్పటికీ పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం ద్వారా ప్రభుత్వం వారికి అండగా నిలుస్తోందన్నారు. అనంతరం కొత్తపేట గ్రామంలో సయ్యద్ హసీనా బేగం, అహ్మద్ దంపతులకు ప్రభుత్వం



మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై నూతన గృహాన్ని ప్రారంభించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కల సాకారమవుతోందని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీతో పాటు అగ్రవర్ణాల్లోని అర్హులైన పేద కుటుంబాలకు కూడా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా కొత్తపేట గ్రామంలోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేసి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామాల్లో రహదారులు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, కులగణన చేపట్టిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతోపాటు కులగణన నిర్వహించాలని కోరుతూ రాష్ట్ర మంత్రివర్గం, శాసనసభలో తీర్మానాలు చేసి కేంద్రానికి పంపినట్లు తెలిపారు. విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, సింగరావుపేట సర్పంచ్ కృష్ణమూర్తి, కొత్తపేట సర్పంచ్ మీనుగు గంగాంజయ్య, పీఏసీఎస్ చైర్మన్లు తంగెళ్ల రమేష్, శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఏనుగు మల్లారెడ్డి, ఎంపీడీవో చిరంజీవి, విద్యుత్ శాఖ ఏడీఈ సింధుర్ శర్మ, ఏఈ నవీన్, కోల శ్రీనివాస్, ఉపసర్పంచ్ రంజిత్, మాజీ ఎంపీటీసీ మందుల శ్రీనివాస్, కరీం, రమేష్, మాజీ సర్పంచ్ రాము, రవి గౌడ్, సాయి రెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ నాయకుడు సురేందర్ నాయక్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ముకీద్, తిరుపతి గౌడ్, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా ముందస్తు దసరా, బతుకమ్మ ఉత్సవాలు

**రాయికల్ అక్టోబర్ 9(అక్షర కలం):**



కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ముందస్తు దసరా, బతుకమ్మ ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఆరు అడుగుల బతుకమ్మను అందంగా పేర్చారు. విద్యార్థులు వివిధ రకాల రంగురంగుల పూలతో తమ ఇళ్ల వద్ద బతుకమ్మలను పేర్చి పాఠశాలకు తీసుకువచ్చారు.

అనంతరం బతుకమ్మ పాటలతో పాఠశాల ఆవరణ



సందడిగా మారింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థులు బతుకమ్మ ఆటలు, దాండియా నృత్యాలు, కోలాటాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. బతుకమ్మ ఉత్సవాల అనంతరం పాఠశాల డైరెక్టర్ జూపల్లి తిరుపతిరావు రావణ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు ఎంతో ఆసక్తిగా, ఆనందంగా తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రగతి స్కూల్ యాజమాన్యానికి లయన్స్ క్లబ్ ఘన సన్మానం



రాయికల్ అక్టోబర్ 9(అక్షర కలం):బెస్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అవార్డు--2026 అందుకున్న ప్రగతి స్కూల్ యాజమాన్యాన్ని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రగతి స్కూల్ కరస్పాండెంట్ బాలే శేఖర్ సార్, బాలే నిఖిల్‌లను శాలువాలు కప్పి, మెమొంటోలు అందజేసి అభినందించారు.విద్యారంగంలో ఉత్తమ నిర్వహణ విధానాలతో గుర్తింపు పొందడం పాఠశాలకు గర్వకారణమని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని లయన్స్ క్లబ్ సభ్యులు ఆకాంక్షించారు. విద్యా సంస్థల అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడే కార్యక్రమాలకు లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ సహకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ క్రిస్ట్ ప్రోగ్రాం చైర్మన్, పోతా ని ప్రవీణ్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్, ట్రెజరర్ సుధావేణి మురళి గౌడ్, బత్తిని భూమయ్య, మ్యకల రమేష్, దాసరి గంగాధర్, మచ్చ శేఖర్, ఆడెపు రాంప్రసాద్, సామల సత్యనారాయణ, బెక్కం తిరుపతి, పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు



**జమ్మికుంట,అక్టోబర్09( అక్షర కలం ):**

జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి. రమేష్ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్, మహిళా సాధికారత సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు, అధ్యాపకులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. ఓదేలు కుమార్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కిసాన్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న గద్వాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీమతి సరిత తిరుపతయ్య

**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

గద్వాలలోని ఖూ ఫంక్షన్ హాల్ లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కిసాన్ మేళాలో గద్వాల కాంగ్రెస్ ఇంచార్జ్ డ ు+ూ+ణజఖీూ చైర్మన్ బిశ్రీమతి సరిత తిరుపతయ్య పాల్గొని ఏర్పాటు చేసిన కిసాన్ మేళా స్టాల్స్ ను సందర్శించడం జరిగినది.ఈ సందర్భంగా మాట్లాడుతూ..“ఈరోజు మనమంతా కెమికల్ ఫుడ్ తింటున్నాము. దీని వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. కాబట్టి ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలి. సేంద్రియ ఎరువులతో పండించిన పంటలనే మనం తినాలి, మన పిల్లలకు పెట్టాలి.అలాగే రైతులకు పశువులు కూడా ఆస్తి లాంటివి. ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలి. ఒక్క గొర్రె / మేకకు కేవలం రూ.13/- లకే ఇన్సూరెన్స్ సౌకర్యం ప్రభుత్వం కల్పిస్తోంది. దీనిని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి. పశువు చనిపోతే నష్టపోకుండా ఇన్సూరెన్స్ ద్వారా పరిహారం పొందవచ్చు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్ని విధాలా అండగా ఉంటుంది” అని అన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ వ్యవసాయ శాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.



# రైతులు సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలి గద్వాలలో ఘనంగా కిసాన్ మేళా

**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

గద్వాలలోని కేఎస్ ఫంక్షన్ హాల్‌లో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో శుక్రవారం కిసాన్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన స్టాళ్లను ప్రారంభించి, రైతులతో మాట్లాడారు.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ రైతులు ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని, ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని, డ్రోన్లను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లాలో రిజర్వాయర్ల సామర్థ్యం పెంపుతో సాగు,



తాగునీటి వసతులు మెరుగుపడతాయని తెలిపారు. మేకలు, గొర్రెల పెంపకందారులు బీమా సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రైతుల సంక్షేమానికి ప్రభుత్వాలు ప్రాధాన్యత ఇవ్వాలని, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని కోరారు. ఎల్ నినో వంటి వాతావరణ పరిస్థితులను ఎదుర్కొనేందుకు అధికారులు ముందస్తు అవగాహన కల్పించాలని, శాస్త్రవేత్తలు రైతులకు ఉపయోగపడే పరిశోధనలు చేయాలని అన్నారు.రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ సరిత రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమపై దృష్టి సారించాలని సూచించారు. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించి, ప్రకృతిని పరిరక్షించడం ద్వారా భవిష్యత్తు తరాలకు మేలు చేయాలని అన్నారు.రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప వర్షాలు తక్కువగా కురుస్తున్న నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు. జూరాల ప్రాజెక్టుకు ఆల్మట్టి డ్యాం నుంచి మూడు టీఎంసీల నీటిని విడుదల చేయాలని కర్ణాటక ముఖ్యమంత్రిని కోరిన విషయాన్ని గుర్తు చేశారు. నడిగడ్డను కరువు జిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని, దళారుల మోసాల నుంచి రైతులను రక్షించాలని కోరారు.కార్యక్రమంలో పలువురు ఆదర్శ రైతులు ప్రకృతి వ్యవసాయం, వినూత్న సాగు పద్ధతులపై తమ అనుభవాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ హనుమంతు, డీఏవో వీరప్ప, ఆత్మ డిప్యూటీ పీడీ జగ్గు నాయక్, గద్వాల పీఏసీఎస్ చైర్మన్ సుభాన్, ప్రజాప్రతినిధులు, శాస్త్రవేత్తలు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**అక్షర కలం సిద్దిపేట, అక్టోబర్09:**

లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో బతుకమ్మ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను పురస్కరించుకొని పాఠశాల యాజమాన్యం ఈ





వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు రంగురంగుల గునుగు, తంగేడు, బంతి పూలతో అందంగా బతుకమ్మలను పేర్చారు. సాంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ చుట్టూ చేరి “బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో” అంటూ పాటలు పాడుతూ ఆటలతో సందడి చేశారు.బతుకమ్మ పండుగ విశిష్టత, తెలంగాణ సంస్కృతిలో దాని ప్రాముఖ్యత గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఇది కేవలం పూల పండుగ మాత్రమే కాదని, ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అని తెలిపారు.పాఠశాల ప్రాంగణం మొత్తం పూలతో, విద్యార్థినుల కోలాహలంతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కె వర్గీస్, డైరెక్టర్ పబ్బోజ్ సత్యం, టోజీన్, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బతుకమ్మ రంగుల్లో ప్రతిభ హైస్కూల్.. :

**– దసరా సంబరాలకు తల్లిదండ్రుల ప్రశంసలు ;**

**నారాయణపేట, అక్టోబర్,09,(అక్షర కలం)**

మరికల్ : మరికల్ మండల కేంద్రంలోని ప్రతిభ హైస్కూల్లో పాఠశాల చివరి రోజు ఉండడంతో శుక్రవారం మధ్యాహ్నం దసరా పండుగ సందర్భంగా ముందస్తు సంబరాలను పాఠశాల



కరస్పాండెంట్ హనుమంత్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమ ప్రారంభంలో చండు పూలతో పాటు వివిధ రకాల పూలతో అలంకరించిన బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యార్థులు తెలుగు సంప్రదాయ దుస్తులు ధరించి అందంగా పాల్గొనడం విశేషంగా నిలిచింది. బతుకమ్మ పాటలు, సంప్రదాయ ఆటలు, పాటలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా దసరా పండుగ వైభవాన్ని, తెలుగు సంప్రదాయాలను, సంస్కృతిని విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పరిచయం చేశారు. పాఠశాలను సందర్శించిన తల్లిదండ్రులు విద్యార్థుల ప్రదర్శనలకు ఆనందం వ్యక్తం చేస్తూ, పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమానికి పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నోబుల్ హై స్కూల్‌లో దసరా సంబరాలు.. తల్లిదండ్రుల ప్రశంసలు ;

**నారాయణపేట, అక్టోబర్ 08 (అక్షర కలం):**

మరికల్ మండల కేంద్రంలోని నోబుల్ హై స్కూల్‌లో దసరా పండుగ సందర్భంగా ముందస్తు సంబరాలు ఘనంగా నిర్వహించారు. దసరా సెలవులు ప్రారంభమయ్యే ముందు శుక్రవారం మధ్యాహ్నం పాఠశాల ఆవరణలో ఈ కార్యక్రమం జరిగింది. పాఠశాల కరస్పాండెంట్ అనిల్ కుమార్, ప్రిన్సిపల్ నవనీత్, ఉపాధ్యాయిని జ్యోతి, అనిల్ కుమార్ రెడ్డి తదితర ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమ ప్రారంభంలో చందన పువ్వులతో పాటు వివిధ రకాల పూలతో అలంకరించిన బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యార్థులు తెలుగు సంప్రదాయ దుస్తులు ధరించి అందంగా పాల్గొనడం విశేషంగా నిలిచింది. బతుకమ్మ పాటలు, సంప్రదాయ ఆటలు, పాటలు మరియు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా దసరా పండుగ వైభవాన్ని, తెలుగు సంప్రదాయాలను, సంస్కృతిని విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పరిచయం చేశారు. పాఠశాలను సందర్శించిన తల్లిదండ్రులు విద్యార్థుల ప్రదర్శనలకు ఆనందం వ్యక్తం చేస్తూ, పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు ప్రత్యేక ప్రశంసలు అందించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955